'శాస్త్రఫలం ప్రయోక్తరి' (శాస్త్రవిహితమగు విధిని యెవ్వండనుష్ఠించునో ఫలమున్నవానిదే) అనెడి నియమమొక్కటి యుండియున్నను, పుత్రాదులకుగాను పితరులు కొన్ని సుకృతకార్యములు నాచరించుట శాస్త్రీయంబగుటంజేసియును, 'ప్రదిశతు భగవానశేషపుంసాం హరిరపజన్మజరాదికాం సమృద్ధిం' (భగవంతుండు సమస్తజనులకును జన్మమరణరహితంబగు సమృద్ధి నొసంగుఁగాక' అనియు 'మయాన్యభక్త్యా పరమేశ్వరేశే స్థితే జగద్ధాత్రి వాసుదేవే' (జగత్కర్తగాను శాస్త్రమునఁ దెలుపఁబడినట్టి భగవంతుని విషయమునఁ నాచే నిప్పుడే ప్రపత్తిచేయ బడినది) అను పరాశర శౌనక వాక్యంబులనుబట్టియును, ఇంకను తక్కిన మహాత్ము లనేకుల చరిత్రలనుబట్టియును, ప్రహ్లాదుండు, శ్రీవిభీషణులవారు, దశరథుండు, ద్రౌపది మొదలగువారు తమతో సంబంధించి యుండిన వారిలో కొందఱికిగాను తాము ప్రపత్తిచేసియున్నట్లు తెలియవచ్చుటంజేసియును, లోకమునందును ఇట్టియనుష్ఠాన ముండియుండుటంజేసియును, 'వేదంవల్లార్ కళైక్కొండు విణ్ణోర్ పెరుమాన్ తిరు

రుప్పాదమ్ పణిన్దిఃళ్ నోయ్ దుతీర్త్తు' ఎన్ఱార్ వారరుళిచ్చెయ్ద న్యాయత్తాలుమ్, ‘విల్లిపుత్తూర్నకర్ విట్టుచ్చిత్తర్ తంగళ్ తేవరై వల్లపరిశు వరువిప్పరేలదుకాణ్డుమే' ఎన్ఱు నాయ్చ్చియార్ అరుళిచ్చెయ్కైయాలుమ్, ఇప్పడి పూర్వాచార్య రనుష్ఠాన సంప్రదాయఙ్గళాలుమ్, ఇప్ప్రవృత్తియై త్తాననుష్ఠిత్తాల్ ఫలసిద్ధియుండామాప్పోలే, తనక్కాక వాచార్యాదిగళనుష్ఠిత్తాలుమ్ ఫలసిద్ధిక్కు క్కుఱైయిల్లై ఎన్ఱపడి. ‘త్వయ్యాచార్యైర్వినిహితభరాస్తావకా రంగనాథ। అంధోఽనంధగ్రహణవశగ' ఎన్గిఱ న్యాయత్తిలకత్తిల్ శ్లోకంగళైయుమ్ ఇఙ్గే యనుసన్ధిప్పదు॥

౧౦. ఇదుక్కు క్కీழ్చొల్లిన ఫలత్తైప్పఱ్ఱ పునఃప్రవృత్తి ముదలాన కర్తవ్యశేషమిల్లై ఎన్ఱదు.

‘సకృదేవ ప్రపన్నస్య కృత్యం నైవాస్తి కించన' ఇత్యాదికళిల్ పడియే శేషియాన వేళ్వియాన వివనుక్కు స్వాభిమత ఫలనిశేవత్తైపఱ్ఱ సాధ్యమాక పణ్ణినప్రపత్తికు స్వరూపానురూపమాకవాద లజ్జమాకవాదల్ ఒరుకర్తవ్యశేషమిల్లామైయాలే స్వాధికారానుగుణమాక స్వామిసంతోషాతిశయ

పాదమ్ పణిన్దిరవర్ నోయ్ దుతీరు' (వేదవేదాంతార్థ వేత్తలగు ఆచార్యులంగొని వారిమూలముగ నిత్యసూరి నిర్వాహకుండగు శ్రీ ముఃపతియొక్క శ్రీపాదములకు నమస్కరించి యీ కష్టమును పోగొట్టుకొనకపోయినట్లయిన) అని శ్రీనమ్మాళ్వారులు సాయించిన ప్రక్రియను బట్టియును, 'విల్లిపుత్తూర్ నకర్ విట్టుశిత్తర్ తంగళ్ తేవరై వణ్ణపరిశు వరువిప్పరేలదు కాండుమే' (శ్రీవిల్లిపుత్తూరుకు నిర్వాహకులగు శ్రీ పెరియాళ్వారులు తమస్వామి శ్రమమైన మార్గముచే నిచటికి రప్పించిరేని మనము సేవింపవచ్చును) అని యాండాళు సాయించినదానిం బట్టియు, ఇవ్విధములగు పూర్వాచార్యుల యనుష్ఠానసంప్రదాయంబులం బట్టియును ఈప్రపత్తిని తాను స్వయముగ అనుష్ఠించినట్లయిన, ఎట్టిఫలము సిద్ధింపంగలదో, తనకుగాను ఆచార్యాదులనుష్ఠించినను, అట్టి ఫలము గలుగుటలో నెవ్విధమగు కొరతయున్న లేదని యెఱుంగునది. 'త్వయ్యాచార్యైర్విహిత భరాన్ తవకారంగనాథ' 'అథోనంఘ్రగహణవశగః' (ఓ రంగనాథ! మాయాచార్యులవారిచే మా రక్షణభారము వంతయును నీపై నుంచబడినారము. అజ్ఞాకుంకగు జీవుంగు జ్ఞానియగు ఆచార్యునిపశమున నుంచబడినవాఁడు) అను న్యాసతిలకము నందలిశ్లోకంబులయున్న ఈసందర్భమున ననుసంధించుకొనునది.

౧౦. దీని మూలముగాఁ గోరిన ఫలముకుగాను పునః ప్రపత్తి మొదలగు వాటిని వేటినిన్ని అనుష్ఠింపనక్కరలేదు.

దీని యభిప్రాయమేమనఁగా—

'సకృదేవ ప్రపన్నస్య కృత్యం నైవాస్తికించన' (ప్రపన్నుంకు చేయవలసినది యొక్కతడవే. ఆటుపైని చేయవలసినది యెద్దియును లేదు) ఇత్యాది తాపుంఁ జెప్పియున్నట్లు

మాయ్ క్కొణ్ణు స్వయంప్రయోజనమాన కైంకర్యవిశేషంగళు
ఉమ్ భక్తితత్త్వజ్ఞానాదికళై ప్పఱ్ఱవాదల్ విళంబాతుమత్తై
యాలే యాదల్ 'అపాయసంప్లవే సద్యః ప్రాయశ్చిత్తం
సమాచరేత్ । ప్రాయశ్చిత్తిరియం సాఽత్ర యత్పునశ్శరణం
వ్రజేత్' ఎన్గిఱ నైమిత్తిక విశేషమాదల్ పునః ప్రపత్తి ప్ప
ణ్ణుమదుక్కుమ్ పూర్వప్రపత్తియినుడైయ నైరపేక్ష్యత్తోడు
విరోధమిల్లై ఎన్ఱపడి.

౧౧. ఇప్పడి కృతకృత్యనాన ప్రపన్ననుక్కు పరా-
(శ్రమాదిధర్మఙ్గళ్ స్వతంత్రాజ్ఞాసిద్ధఙ్గళాన కైంకర్యవిశేషఙ్గళ్
ఎన్ఱదు.

మఱ్ ఱుత్తరఫలవిశేషత్తై పఱ్ ఱవఱ్ఱిక్కే అకరణత్తిల్
అజ్ఞాతిలంఘనదోషం వరుమ్పడికళాయ్ 'శ్రేయోఽర్థివినై ఎ
న్ఱుళిచ్చెయ్యుమ్' ఎన్ఱు స్వతంత్ర భగవదాజ్ఞానురూప శాస్త్ర
విహితంగళాన వర్ణాశ్రమాది ధర్మంగళ్ తత్త్వహిత నిష్కర్షము

ఆత్మసమర్పణయాగము నొనర్చినట్టి యీతనికి స్వాభీష్టంబగు ఫలము లభించుటకుగాను అంగములతోసహా యొనర్పంబడినట్టి ప్రపత్తివిషయమున దానిని పదేపదే యనుష్ఠించుటగాని, దాని కంగముగానుగాని చేయవలసినది మరియెద్దియును లేదనుట. అనగా తన యధికారమునకుఁదగినట్లు భగవంతుని సంతోషపెట్టుటకై యొనర్పఁబడునవి యైనందున స్వయం ప్రయోజనములగు (వేఱొక్క ఫలము అపేక్షింపఁబడనివియగు) కైంకర్యములకును, భక్తి, తత్త్వజ్ఞానాదులకై గాని, భగవద్భాగవతులకు నొక యతిశయముఁ గలుగఁజేయుటకైగాని, మోక్షము గలుగుటలో నాలస్యమును సహించియుండఁ జాలమిచేఁ గాని, (అపాయసంప్లవేసద్యః ప్రాయశ్చిత్తం సమాచరేత్। ప్రాయశ్చిత్తిరియం సాత్ర యత్పునః శరణంవ్రజేత్' (ఏదైన నొకబాధకము ఘటస్థించినప్పుడు వెంటనే ప్రాయశ్చిత్తము నొనర్పవలసినది, ఆ విషయమున ప్రాయశ్చిత్తంబనునది మరల ప్రపత్తిచేయుటయే) అన్నట్లు నైమిత్తికముగానుగాని (యేదొక యపచారము ఘటస్థించినప్పుడు దానిఁ దొలగించుటకైగాని) యొనర్పఁబడునట్టిపునః ప్రపత్తికిని పూర్వమొనర్చియున్నట్టి ప్రపత్తియొక్క నైరపేక్ష్యముతో (ఇతరాపేక్షారాహిత్యముతో) విరోధముండజాలదనుట.

౧౧. ఇవ్విధముగ కృతకృత్యుండగు ప్రపన్నునికి వర్ణాశ్రమాదిధర్మానుష్ఠానంబులు స్వతంత్రాజ్ఞా(భగవదాజ్ఞా సిద్ధంబు అగు కైంకర్యవిశేషంబులు. దీని యభిప్రాయమేమనఁగా—

నేఁటొక్క ఫలముకై యాశపడుటచేఁ గాకుండ, అనుష్ఠింపక పోయినట్లయిన భగవదాజ్ఞాతిక్రమణమును ఘటస్థింపఁజేయునవియై, 'శెయ్యేల్ తివినై ఎన్ఱరుళిచ్చెయ్యుమ్' (క్రూరము

డైయనాయ్ (దేవర్షి భూతాత్మనృణాం పిత్రూణాం నకింకరో నాయ మృణీచ రాజ్ఞ | సర్వాత్మనాయ శ్శరణం శరణ్యం నారాయణం లోకగురుం ప్రపన్న,' ఇత్యాదికళిత్పడియే అన్య భజనాదిదోష రహితనాన వివనుక్కు శక్తివంచనం పణ్ణాదే అవర్జనీయ్యాంగ శాక స్వామియుకన్ద కైంకర్యమెన్టపడి.

భగవత్కైంకర్యరతియాన ప్రపన్ననై పర్ఱావే (ఉపాయాపాయ సంత్యాగీ మధ్యమాం వృత్తిమాశ్రితః| మామేవ శరణం ప్రాప్య మామేవాంతే సమశ్నుతే' ఎన్టుమ్ (అవిప్లవాయధర్మాణాం పాలనాయ కులస్యచ | సంగ్రహాయచ లోకానాం మర్యాదాస్థాపనాయచ|| ప్రియాయ మమ విష్ణోశ్చ దేవదేవస్య శార్ఙ్గిణః | మనీషీ వైదికాచారం మనసాపి నలంఘ

లగు పాపకర్మములను చేయవలదని చెప్పుదురు) అని సంకేతం త్రుండగు భగవంతుని యాజ్ఞకు అనుగుణంబులై శాస్త్ర నియమితంబులగు వర్ణాశ్రమాది ధర్మంబులు, తత్ప్రతిహితంబుల విషయమున నిశ్చితంబగు జ్ఞానముగలవాండై, 'దేవర్షి భూతా త్మనృణాం పితౄణాం నకింకరోనాయమృణీచ రాజః సర్వా త్మనాయ శ్శరణంశరణ్యం నారాయణం లోకగురుం ప్రపన్నః' (లోకగురువగు భగవంతుని శరణుజొచ్చినట్టివాడు దేవపితృఋ ణములు గలవాండు కాని. వారికి కింకరుండుగానుకాండు ఇత్యాది శాస్త్రములం జెప్పియున్నట్లు వేదోక్తనియతాశ్రయించినట్లు మొదలగునవి లేనట్టివాండగు ఈతనికి సాధ్యమైనంతవరకు విడ నాడకూడనిదై భగవదభిమతంబులైనట్టి కైంకర్యంబు లనుట

భగవత్కైంకర్యకరనుండగు ఈప్రపన్నుని గుఱించి 'మే ఉపాయాపాయసంత్యాగీ మధ్యమాం స్థితిమాశ్రితః మా మేవశరణంప్రాప్య మామేవాంతే సముశ్నుతే' (ఉపాయం బులగు కర్మజ్ఞాన భక్తులనున్ను, అపాయంబులగు నిషిద్ధాచా రంబులనున్ను విడనాడినవాండై మధ్యస్థుండుగానుండి నన్ను శ రణుజొచ్చినట్టివాండు శరీరావసానమున నన్ను బొందుచున్నా డు) అనియు 'అవిప్లవాయ ధర్మాణాం పాలనాయ కులస్యచ । సంగ్రహాయచలోకానాం మర్యాదా స్థాపనాయచ ప్రియాయ మమవిష్ణోశ్చ దేవదేవస్య శార్ఙ్గిణః । మనీషీవైదికాచారంమ నసాపి నలంఘయేత్' (ధర్మలోపము గలుగకుండుటకుగానును

యేత్' ఎన్ఱుమ్ శొల్లుకిఱ ప్రమాణాన్తరత్తైయుమ్ శ్రీభాష్యకారాదికళుమరుళిచ్చెయ్‌ద నిత్యఙ్గళైయుమ్ ఇఙ్గే యనుసన్ధిప్పదు.

౧౨. ఇవనుక్కు శాస్త్రానుజ్ఞాసిద్ధఙ్గళాన కైంకర్యఙ్గళెల్లామ్ స్వయంప్రయోజనఙ్గళ్ ఎన్ఱు.

ఆహారశుద్ధి, ఆచారనియమమ్, అపరాధపరిహారమ్ ముదలాన మున్సొన్న శాస్త్రసిద్ధఙ్గళాన వర్ణాశ్రమాది ధర్మఙ్గళుమ్ పణ్డైనాళాలే నిన్ఱిరువరుళుమ్ పంగయత్తాళ్ తిరువరుళుమ్ కొణ్డునిన్ కోయిల్ శీయ్‌త్తు' ఇత్యాదికళిల్పడియే ఇచ్చైయుళ్ళపోదు శేషత్వవృత్తమామ్ అల్లాదపోదు తవిరవొణ్ణాప్పడియే త్తమాకనిత్తిట్టు వంశ్ఱరాంతరగుణానుసంధాన స్తుతిసంకీర్తన సమ్మార్జనోపలేపన మాలాకరణ దీపారోపణాది కైంకర్యఙ్గళెల్లామ్ సర్వవిధబంధువాన సర్వస్వామియాయిరుక్కుమవనుడైయ సంప్రీతిహేతువాకైయాలే అనుక్తభార్యాదికళుడైయ శుశ్రూషణాదికళ్ పో

వర్ణమును కాపాడుటకు గానును, లోకసంగ్రహార్థము గానును శాస్త్రపద్ధతిని స్థాపించుటకు గానును దేవదేవుండగు నాయొక్క సంతోషార్థమును జ్ఞానులైనవారుడు వేదార్థంబులగు ఆచారంబులను మనస్సుచేతైనను విడనాడ కూడదు) అని తెలుపునట్టి ప్రమాణంబులును శ్రీభాష్యకారులవారు మొదలగు పూర్వాచార్యులు సాయించిన ఆహ్నికగ్రంథంబులును ఈ సందర్భమున ననుసంధించుకొనునది.

౧౨. ఈతనికి ఆజ్ఞానుజ్ఞాసిద్ధంబులగు కైంకర్యంబులన్నియును స్వయంప్రయోజనములు. దీని విభాగమెట్లనగా—

ఆహారశుద్ధి, ఆచారనియమము, అనగాధ్యాదిహారము, మొదలుగాఁగల మొందు చెప్పియున్నట్టి భగవదాజ్ఞాసిద్ధంబులగు వర్ణాశ్రమాచార ధర్మంబులును, 'ఒండ్రైనాళాలే సిత్రిగు వరుళుమ్ శంగయాళ్ తిరువరుళుమ్ కొండునే కోయిల్ శేయ్ త్తు' (చిరకాలముగ నీయొక్క యనుగ్రహమునను పిరాట్టియొక్క యనుగ్రహముకున్ను మీానన్నభక్తికైంకర్య మొనర్చుచుంటిని) ఇత్యాది తావులఁ జెప్పియున్నట్లు, ఇష్టము వచ్చినప్పుడు చేయఁబడునవిగాను ఇష్టము లేనప్పుడు విడనాడఁబడునవిగాను యుండునట్లు ఇష్టానుసారమొనర్పబడు అంతరంగకైంకర్యానుసంధానము భగవన్నామస్తోత్రము, భగవన్నామసంకీర్తనము, భగవదాలయసమ్మార్జనము లేపనము (భగవదాలయము నందు వ్రాసి ఉంచుట) మాలలఁ గట్టుట, భగవదాలయమున దీపములఁ బెట్టుట మొదలగు కైంకర్యంబులన్నియును, సర్వవిధబంధువును సర్వస్వామియునునగు భగవంతునికి సంతోషముఁ గలుగఁజేయునవి యగుటంజేసి, శాస్త్రసిద్ధములు కానట్టి భార్యాశుశ్రూషాదుల వలెను

లవుమ్ముక్తరుడైయవ్యాపారంగళ్పోలవుమ్, ప్రహ్లాదుష్మా
మి’ ఎన్నుమ్ ప్రయోజనమొన్ఱియ మన్ఱొన్ఱు ప్రయోజన
విశేషత్తై క్కణిశిక్కవేండాదపడి, దుర్గతావపిజాతాయాం’, ॥
మయేనైష్ఠవత్వంతు’ సర్వేషు దేశకాలేషు’, ఇత్యాదికళిల్ప్ప
డియే ఇన్నైతన్నైయే ఉద్దేశిత్తు ప్రవర్తిక్కుమ్పడి స్వరూపం
సాధిక్కక్కడవరుక్కు మెన్ఱపడి.

౧౩. కరణాకరణరూపఙ్గళాన వపచాఙ్గళ్ పుక్కన్ఱా
లుమ్ ప్రపన్ననుక్కు నరకాదికళిల్ త్తై యొన్ఱుమ్.

అంగమాగవాదల్ స్వతంత్రమాగవాదల్ భగవత్ప్రప
త్తియై క్కైముదలాకప్పఱ్ఱిన పరమైకాన్తికళ్కు ప్రబలప్రా
రబ్ధదుష్కృతవిశేషత్తాలే బుద్ధిపూర్వకమాగ అకృత్యకరణ
కృత్యాకరణరూపమాన ఆజ్ఞాతిలంఘనమ్బణ్ణినాల్ ‘దృష్టోధ
ర్మవ్యతిక్రమః’ ‘సాహసంచ పూర్వేషాం। తేషాం తేజోవిశేషే
ణ ప్రత్యవాయో నవిద్యతే’ ఎన్ఱు విషయమన్ఱిక్కే నమ్మళవి
ల్ ‘తదన్వీక్ష్య ప్రయుంజాన స్సీదత్యవరః’ ఎన్నుమ్పడి సిత్తై
యాలుమ్ ధర్మాతిక్రమణంపణ్ణిన మహాత్మాక్కళుక్కుమ్ సుకృ
తవినాశాది ప్రత్యవాయం శొల్లుక్కైయాలుమ్ అవ్వకృత్యకరణ

ముక్తులయొక్క వ్యాపారవిశేషంబులవలెనున్న, 'పరిహార్షయిష్యామి' అన్నట్లు సంతోషపెట్టుటయను ప్రయోజనముతప్ప వేఱొక్కప్రయోజనమును చెప్ప నక్కఱలేకుండ, 'దుర్గతావపి జాతాయాం' 'గామయే నైష్ఠవత్వంతు' 'సర్వేషు దేశకాలేషు' (కష్టస్థితిలోనున్నను ఏకాలమునందైనను ఏదేశమునందున్నను వైష్ణవుండుగా నుండవలయును)ఇత్యాదితావుల(జెప్పియున్నట్లు వాటినే యొకప్రయోజనముగా(దలంచి ప్రవర్తించునట్లుస్వాభావికముగానే భోగ్యములుగా నుండగల వనుట.

౧౩. అకృత్యకరణకృత్యాకరణరూపంబులగు అపచారంబులు తటస్థించినను, ప్రపన్ననికి నరకానుభవాదులు లేవు.

దీనియభిప్రాయమేమన(గా—

వేఱొక యుపాయము కంగముగాను గాని, స్వతంత్రోపాయముగానుగాని భగవత్ప్రపత్తిపైయాధారపడినపరమైకాంతికి ప్రబలంబులగు ప్రారబ్ధ పాపకర్మంబులమూలముగ బుద్ధిపూర్వకముగ అకృత్యకరణ,కృత్యాకరణరూపంబగు భగవదాజ్ఞాతిక్రమణము తటస్థించినట్లయిన, నది,'దృష్టోధర్మవ్యతిక్రమః' 'సాహసంచపూర్వేషాం' 'తేషాం తేజోవిశేషేణప్రత్యవాయోనవిద్యతే' (జ్ఞానులవద్ద ధర్మవ్యతిరిక్తమగు ఆచరణ యుండవచ్చును. అది వారిసాహసము. అది వారిప్రభావాతిశయమువలన నశింప(గలదు) అన్నట్లుబాధకముకాకుండ,మనవిషయమునన్నో, 'తదన్వీక్ష్యప్రయుంజానస్సీదత్యవరః' (వారినిజూచి మనమున్ను అట్లాచరించితిమేని కష్టపడుదుము)అని చెప్ప(దగినట్లుండుటం జేసియును, ధర్మాతిక్రమణంబొనర్చినట్టి మహాత్ములకున్ను సుకృతనాశము మొదలుగా(గల ప్రత్యయవాయమును (అనర్థము()

గ్గళ్ ప్రత్యవాయ హేతుక్కళాయ్ విన్ఱాల్, ‘స్వపురుషమభివీక్ష్య పాశహస్తం వదతి యమః కిలతస్య కర్ణమూలే। పరిహర మధుసూదన ప్రపన్నాన్ ప్రభురహమన్యనృణాం న వైష్ణవానామ్॥ దేవం శార్ఙ్గధరం విష్ణుం యే ప్రపన్నాః పరాయణం। న తేషాం యమసాలోక్యం నచతే నరకౌకసః॥ యేనృశంసా దురాత్మానః పాపాచారరతాస్తథా। తేపి యాంతి పరంధామ నరా నారాయణాశ్రయాః’ ఇత్యాదికళిల్పడియే నరకాది మహాక్లేశం వారాదే యథాసంభవమనుతాపశిక్షోపక్లేశఙ్గళాలే అపరాధనిస్తారముణ్డామెన్ఱపడి, ‘కింకరా దండపాశౌవా నయమోనచయాతనాః। సమర్థాస్తస్య యస్యాత్మా కేశవాలంబనస్సదా॥ ‘నమక్కు ఆరు శెయ్ దుకొణ్డిరున్దకుఱ్ఱ మెణ్ణన్ఱనే, నలియు నరకము నైన్ద సముక్కిఙ్గు యాతొన్ఱుమిల్లై’ ఇత్యాదికళైయు మిఙ్గే యనుసన్ధిప్పదు.

౧౮. రాజకుమారనుక్కు మవధానమ్బణ్ణి నడక్క వేణ్డుమాప్పోలే లఘు ప్రత్యవాయముమ్ వారామైక్కాక వపచారఙ్గళ్ దూరపరిహరణీయఙ్గళ్ ఎన్ఱదు.

చెప్పియుండుటం జేసియును, అట్టి యకృత్యములు అనర్థహేతువులుగా నున్నట్లయిన, 'స్వపురుషమభివీక్ష్య పాశహస్తం వదతి యమః కిల తస్య కర్ణమూలే పరిహర మధుసూదన ప్రపన్నాన్ప్రభురహమన్యనృణాం న వైష్ణవానాం। దేవం శార్ఙ్గధరం విష్ణుం యే ప్రపన్నాః పరాయణం న తేషాం యమసాలోక్యం న చ తే నరకౌకసః। యే నృశంసా దురాత్మానః పాపాచారరతాస్సదా। తేపి యాంతి పరంధామ నరా నారాయణాశ్రయాః' (యముండు దూతలతో విష్ణుభక్తుల యొద్దకు మాత్రము పోవద్దని రహస్యముగాఁ జెప్పెను నారాయణునికి భక్తులైనట్టివా రెన్నటికిని నరకమును బొందరు అట్టివారు పాపాత్ములైనను పరమపదమును బొందుచున్నారు) ఇత్యాదివాక్యములఁ జెప్పియున్నట్లు, నరకానుభవాది మహాకష్టములు సంప్రాప్తింపకుండ, సాధ్యమైనంతవరకు శిక్షవలనను, కష్టానుభవమువలననున్ను అట్టి యపరాధములు నశించిపోగలవనుట. 'కింకరా దండపాశౌ వా న యమో న చ యాతనాః। సమర్థాస్స్యుర్నాస్య కేశవాలంబనస్సదా' (యముండుగాని, వానికింకరులుగాని, వారిపాశములుగాని భగవద్భక్తుని బాధింపఁజాలవు) అనియు 'నమన్ కూఱుం శెయ్ తుకొండిరున్ద కుఱ్ఱ మెణ్ణ వల్లనే నలియు నరకమున్నైన్దు నమనుక్కిఙ్గు యాతొన్ఱుమిల్లై' (యముండు నన్ను పెరుమాళ్లనుండి విడదీసి నేను చేసినట్టి పాపంబులను మనస్సునందైనను చింతింపఁగలఁడా! కావున కష్టాపాదకంబులగు నరకాదులు లేవు) ఇత్యాదుల ననుసంధించుకొనునది.

౧౮. రాజకుమారుండైనను జాగరూకతోఁ బ్రవర్తింపవలసినట్లు, అల్పశిక్షయైనను రాకుండుటకై యపచారపడకూడదు.

దీని యభిప్రాయ మేమనఁగా—

ః పితాసిలోకస్య చరాచరస్య త్వమస్య పూజ్యశ్చ గురు ర్గరీయాన్' ఇత్యాదికళిల్ శొల్లప్పట్ట స్వభావంగళుడైయ భగవాన్ ఇవనై పుత్రాదికళై ప్పోలే పక్షపాతియాయ్ రక్షిక్కుమ్పడి నిఱ్కుమ్ భాగవతనుక్కు యమవిషయ గమనమిల్లైయెన్నుమ్, అపచారంగళ్ పుకున్దాల్ అవైనీఙ్గుకైక్కు శిల ఉపక్లేశంగళళవుమ్ ఫలమాయ్ విడుమెన్నుమ్ శొల్లుకిఱ శాస్త్రార్థంగళిన్ పడియే బుద్ధిపూర్వాపరాధం పిఱన్దు పునః ప్రవృత్తి పణ్ణాదపోదు శిక్షారూపప్రత్యవాయ విశేషంగళ్ వరుమ్పడియా యిరుక్కైక్కాగాలే ఇప్పడి ఈశ్వరనిగ్రహంగళుక్కు ఇలక్కాకామైక్కాక ' చత్వారియస్యద్వారాణి సుగుప్తానిమనీషిణః। ఉపస్థముదరంపాణి ర్వాక్చతుర్థస్స వై పుమాన్' ఇదుకళిఱ్చొన్న వవధానవిశేషముడైయనాయ్ అనాగతాన్వేషణం పణ్ణినవిరన్ 'నయవేన్ పిఱర్ పొరుళై' 'నళ్ళేన్ కీఴారోడుశైయ్యాదనశై యొన్ఱు నీక్కుఱాశై చ్చెన్ఱోదోమ్' ఇత్యాదికళిల్పడియే

'పితాసిలోకస్య చరాచరస్య త్వమస్యపూజ్యశ్చగురుర్గరీయాన్' (స్వామీ నీవు స్థావరజంగమాత్మకమగు యీజగత్తుకు తండ్రివైనవాఁడవు. ఈ జగత్తులో నుండువారికి పూజ్యుండవును, అందఱికంటెను గొప్పవాఁడవును) ఇత్యాదివాక్యములఁ జెప్పియున్నట్టిస్వరూపస్వభావంబులఁగల భగవంతుండు ఈతనివిషయమున తండ్రిపుత్రునివిషయమునవలెనే పక్షపాతియై రక్షించుటకుదగినట్లున్నట్టి భగవద్భక్తునికి యమునియొద్దకుఁ బోనక్కఱలేదనియు, అపచారంబులు తటస్థించినను, అవి నశించుటకుగాను కొన్ని శిక్షారూపంబులగు కష్టంబులాదులకు ఫలముగాఁ గలుగఁజేయఁబడుననియును చెప్పినట్టి శాస్త్రము కనుగుణముగ, బుద్ధిపూర్వకంబగు నపచారము తటస్థించినప్పుడు పునఃప్రపత్తి నొనర్పనియెడల, శిక్షారూపంబులగు కొన్నికష్టంబులు సంప్రాప్తింపవలసియుండును. కావున నిట్లు సర్వేశ్వరుని నిగ్రహమునకు పాత్రుఁడు కాకుండుటకుగాను, 'చత్వారియస్యద్వారాణి సుగుప్తానిమనీషిణాం। ఉపస్థముదరంపాణిర్వాక్చతుర్థస్సవై పుమాన్' (ఎవ్వనియొక్క నాల్గుద్వారములును బాగుగా కాపాడబడినవో వాఁడే మనుష్యుండు. అవియేవియనఁగా వ్యభిచారాది రాహిత్యముచే మర్మస్థలమును కాపాడుకొనుటయును, ఆహారనియమముచే ఉదరమును కాపాడుకొనుటయును, చౌర్యాదుల నొనర్పకపోవుటచే హస్తమును కాపాడుకొనుటయును, పరుషవాక్యములఁ బలుకకపోవుటచే వాక్కును కాపాడుకొనుటయును) ఈవాక్యములఁ జెప్పఁబడిన ప్రవర్తనగలవాఁడై రాబోవుదానికై జాగరూకతతో వర్తించునట్టి యాతండు 'నయవేత్ పరర్పోరుషైః' (ఇతరులవస్తువుల నపహరింపను) 'నక్షేత్రక్షారోదు'

ఉక్కవే అపరాధఙ్గళ్ పుకురాదపడివర్త్తిక్క ప్రాప్తమెన్ఱపడి 'విహితప్రతిషిద్ధేచ యథామతియథాబలం। త్వయ్యాహితభర శ్శ్రీమాన్వర్త్తేరాజకుమారవత్ ' ఎన్గిఱ వచనత్తుక్కు అశక్య కర్త్తవ్యఙ్గళిల్ ప్రవృత్తిరూపమాగవు మ్పరిహరణీయఙ్గళిల్ నివృత్తిరూపమాగవు మ్పణ్ణవేణ్డుమ్ వృత్తియిల్ ఎనక్కుళ్ళజ్ఞానబల ఙ్గళుక్కు అనురూపమాగ ఉపాయబుద్ధ్యైయుమ్ అతిలంఘన త్తిల్ పరమఫల ప్రతిబన్ధకబుద్ధ్యైయుమ్ విట్టు ప్రవృత్తియా నిన్ఱేనెన్గైయిలే తాత్పర్యమ్.

౧౫. ప్రపత్తిక్కుక్కోలినఫలత్తుక్కు ఒన్ఱాలుమ్ ప్రతిబన్ధకమిల్లై ఎన్ఱదు.

'మిత్రభావేనసంప్రాప్తం నత్యజేయంకథంచన। దోషో యద్యపితస్యస్యా త్సతామేతదగర్హితమ్ ॥ కౌన్తేయ ప్రతిజానీహి నమేభక్తః ప్రణశ్యతి। సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణంవ్రజ। అహంత్వాసర్వపాపేభ్యో మోక్షయిష్యామిమా శుచః॥మామేకమేవశరణ మాత్మానంసర్వదేహినాం। యాహి సర్వాత్మభావేన యాస్యసిహ్యకుతోభయ ' మెన్గిఱపడియే శర

(నీచులతోఁ జేరను) ‘ శ్రేయ్యాదన శ్రేయోవ్యామ్ తీక్ష్ణాశ్రి చ్ఛన్నోదోషః’ (పెద్దలు అనుష్ఠింపనికార్యములఁ జేయను ఇతరులకు చెడుపుచేయునట్టి యసత్యముల నాడను) ఇత్యాదిశాస్త్రములఁ జెప్పియున్నట్లు, ఇఁకమీఁదు అపరాధంబులు ఘటిస్పింపకుండునట్లు ప్రవర్తింప వలయుననుట. ‘ విహితప్రతిషిద్ధేచ యథామతియథాబలం। త్వయ్యాహిత భరశ్శ్రీమాన్ వర్తే రాజకుమారవత్ ’ అను వచనముకు అవశ్యముగా ననుష్ఠింప వలసినట్టి వాటి ననుష్ఠించుచును, పరిహరింప వలసిన వాటిని పరిహరించుచును నివ్విధముగ నడుచుకొనువిషయమున నాయొక్క జ్ఞానశక్తులకుఁదగినట్లు, ఉపాయబుద్ధినిన్ని అతిక్రమించి ప్రవర్తించినట్లయిన, పరమఫల (మోక్ష) ముకు ప్రతిబంధకంబులగునవేడి బుద్ధినిన్ని విడనాడియుండి నడచుకొనుచున్నానని తెలుపుటయే తాత్పర్యము.

౧౫. ప్రపత్తిమూలముగాఁగోరిన ఫలము కెద్దియును ప్రతిబంధకము కాఁజాలదు. దీని యభిప్రాయ మేమనఁగా—

‘మిత్రభావేనసంప్రాప్తం నత్యజేయంకథంచన। దోషో యద్యపితస్యస్యా త్సతామేతదగర్హితం ॥ కౌంతేయప్రతిజానీహి నమేభక్తఃప్రణశ్యతి । సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణంవ్రజ। అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామిమా శుచః।మామేకమేవశరణ మాత్మానంసర్వదేహినాం।యాహి సర్వాత్మభావేన యాస్యసిహ్యకుతోభయం’ (మిత్రభావముతో వచ్చి నన్ను శరణుజొచ్చినను, అట్టివానినిన్ని విడనాడను. అట్టి వానికి దోషములున్నను వాటిని సత్పురుషులు నిందింపరు. ఓ యర్జునా! నాభక్తుండెన్నటికిని నశింపడని నమ్మియుండుము. ఉపాయంబులుగాఁ జెప్పఁబడినట్టి సమస్తధర్మంబులనువిడనాడి

ణ్యాభిప్రాయ విశేషత్తాలుమ్, 'తేషాన్తు తపసాం న్యాస మతి
రిక్తం తపశ్రుతమ్' ఎన్గిఱ ప్రభావాతిశయత్తాలుమ్, 'నేహాభి
క్రమనాశోஂస్తి ప్రత్యవాయో న విద్యతే। స్వల్పమప్యస్య ధర్మస్య
త్రాయతే మహతో భయాత్' ఎన్గిఱ నివృత్తి ధర్మాన్తరోప
క్రమత్తిల్ శొన్న నిష్కర్షమ్, నిష్కామనుడైయ ప్రపత్తియిల్
కైముతిక న్యాయసిద్ధమాకైయాలుమ్, 'యాచనాన్న శ్రుతి
ధ్రువం॥ ఉపాయాపాయసంయోగే నిష్ఠయా హీయతేஉనయా'
ఎన్ఱదు, 'ఏషా సా వైదికీ నిష్ఠా హ్యుపాయాపాయమధ్యమా' ఎన్గిఱ
పడియే ఉపాయాపాయ త్యాగవిశిష్ట మధ్యమవృత్తియిను
డైయ విశేషణ వైకల్యమాత్ర పరమాకైయాలుమ్, 'రాక్ష
సానామవిస్రంభాదాంజనేయస్య బన్ధనే। యథా విగళితా సద్య

నన్నొక్కనినే శరణుజొచ్చుము. నేను నిన్ను సర్వపాపములనుండి యును విముక్తునిగాఁ జేసెదను. దుఃఖింపకుము సమస్తాత్మలలో నంతరాత్మగా నుండునట్టినన్ను అన్నివిధములను శరణుజొచ్చుము. అప్పుడు నీవు సంసారభయములేనివాఁడ వగుదువు) అను తావులఁ దెలిపియున్నట్టి భగవదభిప్రాయమును బట్టియును, 'తేషాంతుతపసాంన్యాస మతిరిక్తంతపశ్శ్రుతం' (అన్నితపస్సుల కంటెనున్ను నిక్షేపంబనునది విలక్షణంబైనట్టి తపస్సుగాఁ దెలుపఁబడినది) అన్నట్టి ప్రభావాతిశయమును బట్టియును, 'నేహాభిక్రమనాశోస్తి ప్రత్యవాయోనవిద్యతే। స్వల్పమప్యస్యధర్మస్య త్రాయతేమహతోభయాత్' ఆరంభించినది నశించుటగాని, ముగింపకపోవుటచే దోషముగాని లేదు. ఈ కర్మయోగముయొక్క లేశమంతైనను గొప్పసంసారభయమునుండి యీచేతనుని రక్షింపఁగలదు) అని భక్తియోగారంభమున కర్మయోగమును గురించి చెప్పఁబడిననిష్కర్షంబనునదినిష్కాముని ప్రవత్తివిషయమున వేఱు చెప్పనక్కఱలేకపోవుటం జేసియును 'యాచనాన్నశ్యతిధ్రువం। ఉపాయాపాయసంయోగే నిష్టయాహీయతేనయా' (యాచనవలన నిశ్చితముగ నశించును ఉపాయాపాయంబులు రెండును తటస్థించినప్పుడు యీప్రవత్తినిష్ఠ చెడిపోవును) అని చెప్పినది. 'ఏషావైదికీనిష్ఠా హ్యుపాయాపాయమధ్యమా' (ఈవైదికనిష్ఠ ఉపాయాపాయంబులకు రెంటికిని మధ్యస్థముగా నుండునది) అన్నట్లు ఉపాయ (కర్మయోగాదులు) అపాయ (నిషిద్ధాచరణము) త్యాగ విశిష్టంబగు మధ్యమవృత్తియొక్క (ప్రవత్తియొక్క) విశేషణ వైకల్యమునుమాత్రము తెలుపునదియగుటం జేసియును, 'రాతసానామవిస్రంభాదాంజ

స్త్వమోఘాప్యప్రతిబంధనా॥ తథాపుంసామవిస్రంభాత్ప్రపత్తిః ప్రచ్యుతా భవేత్। తస్మాద్విస్రంభయుక్తానాం ముక్తిం దాస్యతి సాచిరాత్' ఎన్ఱు ప్రపత్త్యనుష్ఠానకాలత్తిల్ విశ్వాసహాపాంగ నైశ్కల్యపరిహార పరమాక్కైయాలుమ్, ‘యజ్ఞోఽనృతేన క్షరతి దానం క్షరతి కీర్తనాత్। ఆయుర్విప్రాపవాదేన తపః క్షరతి విస్మయాత్' ఇత్యాదికళిల్ప్పోలే మఱ్ఱుమ్ ప్రపత్తిక్కు విశేషిత్తు ప్రతిబంధకాదికళై చ్చొల్లువదొరు విశేషవచనమిల్లామైయాలుమ్ లోకవేదఙ్గళిల్ ఓరిడత్తిలుమ్ సమర్థకారుణికవిషయ శరణాగతిక్కు ఫలహాని కాణామైయాలుమ్ అపవాదభీతరాన శ్రీ* భరతాళ్వార్ ‘శిష్యే పురస్తాచ్ఛాలాయా॥ శిరసా యాచతస్తస్య వచనం సత్కృతం మయా’ ఇత్యాది మాత్రత్తైక్కొణ్డు

* శ్రీభరతులవారు రాజధానికివచ్చి రాజ్యము నేలుటచే శ్రీరాముని శరణుజొచ్చెనని వడగలవారును తెంగలవారును ఒప్పుకొందురు. తెంగలవారు భరతుని శరణాగతి ఫలించలేదందురు. భరతుండు శిరసాప్రార్థించినను వానివచనమును నెరవేర్పకపోతి నేయని రాముండు అనుతపించినందునను శరణాగతి చేసినపిమ్మట భరతుండు సంతోషముతో రథమునెక్కిపోయినందునను వాని శరణాగతి ఫలించినదని వడగలవారు చెప్పుదురు.

నేయస్య బంధనే । యథావిగళితా సద్య స్త్వమోఘా హ్యస్త్ర బంధనా। తథాపుంసామవిస్రంభా త్ప్రపత్తిః ప్రచ్యుతా భవేత్ । తస్మాద్విస్రంభయుక్తానాం ముక్తిం దాస్యతి సాచిరాత్' (రాక్షసులు ఆంజనేయుని బ్రహ్మాస్త్రముచే బంధించినప్పటికిన్ని అట్టి బ్రహ్మాస్త్రబంధమునందు వారికినమ్మకము లేనందున నదియమోఘంబైనదియైనను వెంటనే వ్యర్థంబైనట్లు, ప్రపత్తియును దానియందు నమ్మకములేనివారి విషయమున నది వ్యర్థము కాంగలదు. కావున నది తనయందు నమ్మకముగలవారికి వెంటనే ఫలము నొసంగం గలదు) అని చెప్పినది ప్రపత్త్యనుష్ఠానకాలమునందు విశ్వాసరూపాంగమునందలి లోపమును పరిహరించుటకైనందునను, 'యజ్ఞోనృతేన క్షరతి దానం క్షరతి కీర్తనాత్। ఆయుర్విప్రావమానేన తపః క్షరతి విస్మయాత్' (అసత్యమాడుటచే యజ్ఞఫలము నశించును. ఇతరులకు చెప్పుటచే దానఫలము క్షీణించును. బ్రాహ్మణులను అవమానపఱచుటచే ఆయుర్దాయము క్షీణించును. విస్మయముచే తపస్సు క్షీణించును) ఇత్యాది తావులయందువలెనే ప్రపత్తివిషయమునన్ను ప్రత్యేకించి ఫలప్రతిబంధకాదులం దెలుపునట్టి ప్రమాణవచనం బెద్దియును లేకపోవుటంజేసియును, లోకమునందుగాని శాస్త్రమునందుగాని ఒక్కతావునన్ను సమర్థుండగు సర్వేశ్వరుని విషయమున నొనర్చినట్టి శరణాగతికియొక్క ఫలమున కెవ్విధమైన హానియైనను యున్నట్లు కానంబడనందునను, లోకాపవాదమువలనభయపడినట్టి *శ్రీభరతులవారును 'శేష్యే పురస్తాచ్ఛాలాయాః' (పర్ణశాలయొక్క వాకిటిని పండుకొనెదను) అని యొనర్చినట్టి ప్రపత్తి తలంచుకొని 'శిరసాయాచతస్తస్య వచనం

ఇప్ప్రపత్తిపణ్ణినార్కెన్ఱు శొల్లుమదుక్కు యథాభిప్రాయం య
థాకాలమభిమతసిద్ధియుణ్డాకైయాలుమ్. 'తావదార్తిస్తదా
వాంఛా తావన్మోహస్తదాఽసుఖం । యావన్నయాతి శర
ణం త్వామశేషాఘనాశన' మెన్ఱు భగవత్ప్రపన్ననుక్కు
అభిమత ఫలమప్పోదే సిద్ధిక్కుమ్పడి సిత్రైక్కయాలుమ్, సర్వశ
క్తియాయ్ పరమకారుణికనాన సర్వేశ్వరనైప్పఱ్ఱి ప్రపత్తి
పణ్ణుకిఱవన్ యాదొరుకాలత్తిలే యాదొరుఫలం వరవేణుమెన్ఱు
కోలినాన్ అన్దకాలత్తిలే అన్దఫలమవనుక్కుప్పరుకై నియతమ్.
నడువుప్పుకున్ద నిషిద్ధకామ్యఙ్గలుమదుక్కు ప్రతిబంధకఙ్గళన్ఱిక్కే
అధికారానుగుణ ప్రాయశ్చిత్తాదికళాలే నడువే తీర్న్దువిడు
మెన్ఱపడి.

౧౬. బుద్ధిపూర్వాపచారఙ్గళ్ పుకుందాలుమ్ ప్రాయ
శ్చిత్తవిశేష మధికారివిశేష నియతమ్ ఎన్ఱదు.

శ్లో॥ శరీరం బల మాయుశ్చ వయః కాలంచ కర్మచ।
సమీక్ష్య ధర్మవిద్బుద్ధ్యా ప్రాయశ్చిత్తానినిర్దిశేత్॥

శ్లో॥ అపిచేత్పాతకం కించిద్యోగీ కుర్యాత్ప్రమాదతః।
యోగమేవహి కుర్వీత నాన్యంయత్నం సమాచరేత్॥

నర్చింపుమయా' (శరణాగతుని యొక్క వాక్యము ప్రకారము చేయకపోతివి) అని శ్రీరామచంద్రుడు అనుతాపపడిన దానినిబట్టి భరతులు ఈ ప్రపత్తినొనర్చినారని చెప్పునట్టి వారి మతమునను, అభిప్రాయప్రకారము సకాలమున అభీష్టము సిద్ధించుటం జేసియును, 'తావదార్తి స్తదావాంఛా తావన్మోహా స్తదా సుఖం। యావన్నయాతిశరణం త్వామశేషాఘనాశనం' అన్నట్లు భగవంతుని శరణుజొచ్చినవాని కట్టి శరణాగతియొక్క ఫలము ప్పుడే కలుగుచుండుటం జేసియును, సాక్షాత్తు పరమకారుణికుండగు సర్వేశ్వరుని విషయమున ప్రపత్తి చేసినట్టివాడు ఏయేదేశకాలమున యేదేశఫలము కలుగవలయునని కోరినట్లయిన, ఆ కాలమునందా ఫలము వానికి నియతముగ కలుగగలదు. మధ్యను తటస్థించునట్టి నిషిద్ధకామ్యకర్మంబులం దేవియు ప్రతిబంధకంబులు కాకుండ, అధికారానుగుణముగ ప్రాయశ్చిత్తాదుల మూలముగ మధ్యనే నశించి పోగలవనుట,

౧౬. బుద్ధిపూర్వకముగ అపచారంబుల నొనర్చుట తటస్థించినను, ప్రాయశ్చిత్తము ఆయా యధికారినిబట్టియుండును.

దీని యభిప్రాయమేమనగా—

తా॥ ధర్మవేత్తయైనవాడు శరీరస్థితిని, బలమును, ఆయుస్సును, వయస్సును, కాలమును, కర్మను వీటిని బాగుగా బుద్ధిలో యోచించి ప్రాయశ్చిత్తమును నియమింపవలయును.

తా॥ యోగనిష్ఠుండు ప్రమాదవశమున పాతకము నొనర్చెనేని, అందులకు ప్రాయశ్చిత్తముగాను యోగమునే యొనర్చునది. వేఱొక్క ప్రయత్నము చేయనక్కఱలేదు.

శ్లో॥ ఉపపాతకయుక్తోపి మహాపాతకవానపి।
యామిన్యాః పాదమేకన్తు బ్రహ్మధ్యానంసమాచరేత్॥

శ్లో॥ అథపాతకభీత స్త్వం సర్వభావేన భారత।
విముక్తాన్యసమారంభో నారాయణపరోభవ॥

శ్లో॥ మేరుమందరమాత్రోపి రాశిఃపాపస్య కర్మణః॥
కేశవం వైద్య మాసాద్య దుర్వ్యాధిరివ నశ్యతి॥

శ్లో॥ నామ్నోస్తి యావతీశక్తిః పాపనిర్హరణేహరేః।
శ్వపచోపినరః కర్తుంతమస్తావన్నకిల్బిషమ్॥

శ్లో॥ అవశేనాపి యన్నామ్ని కీర్తితే సర్వపాతకైః।
పుమాన్విముచ్యతే సద్యస్సింహత్రస్తైర్మృగైరివ॥

శ్లో॥ అయంహి కృతనిర్వేదో జన్మకోట్యంహసామపి।
యద్వ్యాజహార వివశో నామస్వస్త్యయనంహరేః॥

శ్లో॥ ప్రాయశ్చిత్తాన్యశేషాణి తపఃకర్మాత్మకానివై।
యాని తేషామశేషాణాం కృష్ణానుస్మరణంపరమ్॥

శ్లో॥ కృతేపాపేఽనుతాపోవై యస్యపుంసఃప్రజాయతే।
ప్రాయశ్చిత్తంతుతస్యైకం హరిసంస్మరణంపరమ్॥

తా॥ ఉపపాతకము నొనర్చినను, మహాపాతకము నొనర్చినను అందులకు ప్రాయశ్చిత్తముగాను ఒకజాముసేపు బ్రహ్మధ్యానము నొనర్చునది.

తా॥ ఓయర్జునా, పాతకములనుండి భయపడితివేని, అన్నింటిని విడవాడి నారాయణైక పరుండవగుము,

తా॥ మేరుమందర పర్వతములంత పాపరాశియైనను, దుర్వ్యాధి మంచిదైన దుగ్ధనిచే పోగొట్టబడునట్లు, నారాయణునందను వైద్యునిచే పోగొట్టబడును.

తా॥ ఓనారాయణా? నీయొక్క నామ సంకీర్తనముయొక్క ప్రభావం బెట్టిదియని చెప్పందగును?ఛండాలుండైనను నీ నామసంకీర్తన మొనర్చునట్టివాండు పావముచేయ నొల్లడు.

తా॥ పరవశుండుగా నుండియైనను నీ నామోచ్చారణముం జేసినంతమాత్రమున సమస్తపాతకములు సింహామునుండి భయపడనట్టి మృగములవలెనే చెల్లాచెదరై పోవుచున్నవి,

తా॥ కోట్లకొలది పాపంబులనొనర్చినను, అనుతాపమునుబొందినవాడు పరవశుండై దేనిని యుచ్చరించినను, అదిహరినామ స్మరణంబగుచున్నది.

తా॥ తపః కర్మాత్మకంబులగు ప్రాయశ్చిత్తంబు లన్నిటికంటెను భగవన్నామ స్మరణము మేలైనది,

తా॥ పాపంబొనర్చినపిదప అనుతాపము గలవాని అందు విషయమున శ్రేష్ఠంబగు ప్రాయశ్చిత్తము భగవన్నామస్మరణం బొక్కటియే।

శ్లో॥ అతిపాపప్రసక్తోపి ధ్యాయన్నిమిష మచ్యుతమ్।
భూయ స్తపస్వీ భవతి పఙ్క్తిపావనపావనః॥

శ్లో॥ నారాయణం జపేన్నిత్యం ప్రణమ్య పురుషోత్తమమ్।
స్వపన్నారాయణం విప్ర స్తిష్ఠన్ జాగ్రన్ సనాతనమ్॥

శ్లో॥ ఉన్మిషన్నిమిషన్వాపి నమో నారాయణేతి వై।
భోజ్యం పేయం చ లేహ్యం చ నమో నారాయణేతి యః॥
అభిమంత్ర్య స్పృశేన్భుఙ్క్తే సయాతి పరమాంగతిమ్॥

ఇత్యాదికళిల్పడియే ఎకనిమిత్త న్తనక్కు విద్వదవిద్వ ద్వర్ణాశ్రమ వయోవస్థాది వైషమ్యత్తాలే ప్రాయశ్చిత్తం మాఱి నానాప్రకారమాయ్ పోరుకిఱపడయే ప్రపన్ననై పర్క్కు, అపాయసంప్లవే సద్యః ప్రాయశ్చిత్తం సమాచరేత్। ప్రాయశ్చిత్తిరియం సాత్ర యత్పునశ్శరణం వ్రజేత్' ఎన్ఱపడిక్కు విశేష వచన ముణ్డాకైయాలుమ్, యది కించిదతిక్రాంతం విశ్వాసాత్ప్రణయేన వా। ప్రేష్యస్యతత్క్షమితవ్యం మేనకశ్చిన్నాపరాధ్యతి' ఇత్యాదికళిఱ్పొన్న న్యాయత్తాలుమ్, ఇప్పడిక్కు సత్సంప్రదాయా

తా॥ ఎంతపాప మొనర్చినను, నిమిషమాత్రము భగవంతుని ధ్యానించినయెడల నతండు తపోవంతుండును పంక్తిపావనుండునగుచున్నాడు.

తా॥ స్వప్నమునందును మేల్కొనియున్నప్పుడును ఎల్లప్పుడును సనాతనుండగు శ్రీమన్నారాయణుని స్మరించుకొనునది.

తా॥ కండ్లుమూసికొని యుండిగాని తెరచియున్నప్పుడుగాని నమోనారాయణాయ యనిచెప్పుచు భోజన పానాదికి యల నొనర్చవది, అట్లు నారాయణ మంత్రముచే మంత్రించి భుజించునట్టివాడు పరమపదమును బొందుచున్నాడు.

పైని గనంబఱచినవిధమున నొక్కవిధమైనట్టి కర్మకే ప్రాయశ్చిత్తంబనునది విద్వాంసులు, అవిద్వాంసులు, వర్ణము, ఆశ్రమము వయస్సు మొదలుగాఁగల యవస్థాభేదములంబట్టి మారి నానావిధములై యుండునట్లు, ప్రపన్నని విషయమున నది 'అపాయసంప్లవే సద్యః ప్రాయశ్చిత్తం సమాచరేత్। ప్రాయశ్చిత్తిరియంసాత్ర యత్పునః శరణంవ్రజేత్' (అనర్థము సంభవించినప్పుడు ప్రాయశ్చిత్తము నొనర్చుకొనునది. ప్రపన్నని విషయమున ప్రాయశ్చిత్తము పునః ప్రపత్తినొనర్చుటయే) అని ప్రత్యేకించి చెప్పియుండుటంజేసియున్న, 'యదికించిదతిక్రాంతం విశ్వాసాత్ప్రణయేనవా పేృష్యస్యక్షమితవ్యంమే నకశ్చిన్నాపరాధ్యతి' (విశ్వాసవశమునఁగాని స్నేహావశమునఁగానియతిక్రమించి ప్రవర్తించినట్లయిన, నేను నీభృత్యుండనుగాన క్షమించునది. లోకమునతప్పుచేయనివాడెవ్వండు?) ఇత్యాదితావులఁ జెప్పియున్నట్టి న్యాయము

న్స్థానముణ్డాక్కై యాలుమ్, పరమాత్మనిష్ఠనుక్కు ఆకృత్యక
రణ కృత్యాకరణఙ్గళాల్ పాపం పిఱవాదెన్నిఱవార్త్యం స్మృతిప
రమ్. ఉత్తరాఘాశ్లేష వచనముమ్ ప్రమాదికవిషయమాక
భాష్యాదికళిలే స్థాపిక్కైయాలుమ్ ,,అనన్యసాధ్యే స్వాభీష్టే
మహావిశ్వాసపూర్వకమ్ । తదేకోపాయతాయాచ్ఞా ప్రపత్తి
శ్శరణాగతిః'' ఇత్యాది ప్రపత్తిలక్షణ వాక్యానుగుణ మాక
బుద్ధి పూర్వాపచారఙ్గళ్ పుకున్దదాకిలుమ్, అవఱ్ఱుక్కు
ప్రతిప[illegible]క్త ప్రాయశ్చిత్తయోగ్యతై యిల్లాదపోదుమ్ ప్రపన్న
నుక్కు ,,యద్యేన కామకామేన నసాధ్యం సాధనాంతరైః ।
ముముక్షుణా యత్సాంఖ్యేన యోగేన నచభక్తితః । ప్రాప్య
తే పరమం ధామ యతోనావర్తతేయతిః । తేన తేనాప్య తే
తత్త్వన్యాసేనైవ మహామునే ॥ పరమాత్మాచతేనైవ సాధ్య
తే పురుషోత్తమః'' ఎన్నుమ్ ,,సాహి సర్వత్ర సర్వేషాం సర్వ
కామఫలప్రదా,, ఎన్నుమ్ ప్రతిపాదితమాన ప్రభావత్తై యుడై

నుబట్టియును, ఇట్లొనర్చిననే సత్సంప్రదాయానుష్ఠానముండి యుండుటం జేసియును, పరమాత్మనిష్ఠునికి అకృత్యకరణకృత్యాకరణాదులవలన పాపము రావని చెప్పుట అట్టివానిని స్తుతించుటకుగాను మాత్రమేయని యెఱుంగునది. అగామి పాపకర్మములు బ్రహ్మవేత్తతో సంబంధింపవని చెప్పియుండుట ప్రామాదికముగా నొనర్చినట్టి వాటినిగుఱించినది యని శ్రీభాష్యాదులయందు స్థాపించియుండుటం జేసియును, 'అనన్యసాధ్యే స్వాభీష్టే మహావిశ్వాసపూర్వకం తదేకోపాయతా యాచ్ఞా ప్రపత్తిశ్శరణాగతిః' (వేఱొకదానిమూలముగ సాధింపజాలని స్వాభీష్టమును సాధించుకొను విషయమున మహావిశ్వాసపూర్వకముగ యాచన సేయఁబడునదియే యందులకుగానగు ఉపాయము. ఇది ప్రపత్తియనియును శరణాగతియనియును వ్యవహరింపఁబడును) ఇత్యాది ప్రపత్తిలక్షణ వాక్యంబుల కనుగుణముగ బుద్ధిపూర్వకాపచారంబులు తటస్థించినను, వాటికిగాను శాస్త్రమునందు ప్రాయశ్చిత్తము చెప్పఁబడక పోయినను, ప్రపన్నునికి 'యద్యేన కామకామేన నసాధ్యం సాధనాంతరైః ముముక్షుణా యత్సాంఖ్యేన యోగేనచ భక్తితః ప్రాప్యతే పరంధామ యతో నావర్తతే యతిః। తేన తేనాప్యతే తత్తన్న్యాసేనైవ మహాముసే పరమాత్మాచ తేనైవసాధ్యతే పురుషోత్తమః' (ముముక్షువుచే పునరావృత్తిరహితంబగు యేపరమపదము సాంఖ్యయోగ భక్తియోగాది సాధనాంతరములచే సాధించుటకశక్యమో, అది శరణాగతిచే సాధింపవచ్చును. భగవంతునిన్ని దీనిచే వశపఱచుకొనును) అనియు, 'సాహి సర్వత్ర సర్వేషాం సర్వకామఫలప్రదా' (శరణాగతి యందఱికిని యన్ని తావులనున్ను

త్తాన ప్రపత్తి తన్నైయే మీణ్డుమ్ ప్రయోగిక్కుమ్, అదువే స్వాధికారానుగుణ ప్రాయశ్చిత్తమాగ క్కడవదెన్ఱపడి.

౧౭. ఇప్పడి ప్రాయశ్చిత్తత్తిలే మూట్టుకిఱదుమ్ కఠినపరిక్రమంగళుక్కు కణ్కాట్టు వార్త్తై పోలే అవన్ పణ్ణుం శిక్షైకళుమెల్లామ్ శరణ్యప్రసాదఫలమ్ ఎన్ఱదు.

'యంహి రక్షితుమిచ్ఛన్తి బుద్ధ్యా సంయోజయన్తి తం' మెన్గిఱ సామాన్యన్యాయత్తాలుమ్ 'రక్షతే భగవాన్ విష్ణుర్భక్తానాత్మశరీరవత్' ఎన్గిఱ విశేషవచనత్తాలుమ్ ఆశ్రిత విషయత్తిల్ ఈశ్వరన్ శెయ్యుమ్ శిక్షైయెల్లామ్ ప్రసాద ఫలమాగ వేణ్డుకైయాలే హితైషికళాన పిత్రాదికళై పోలే అనుతాపాదికళై పిఱప్పిత్తు శాస్త్రముఖత్తాలే ప్రాయశ్చిత్తవిశేషత్తై యఱివిప్పిత్తు ప్రాయశ్చిత్తత్తిలే మూట్టుకిఱదుమ్ వినీతరల్లాద పుత్రాదికళై కశాదికళాలే భయమ్పిఱప్పిక్కుమా పోలే ఉపక్లేశంగళై పిఱైత్తు ఉపరతియై యుణ్డాక్కు మదువుమ్, సర్వభూతనిసర్గ సుహృత్తాన సర్వలోక శరణ్యనుడైయ ఇరక్క మడియాగ వరుకిఱదెన్ఱు కృతజ్ఞరాగ ప్రాప్తమెన్ఱపడి.

అన్ని ఫలములనున్ను సాధింపఁగలదు) అనియును ప్రతిపాదిం పఁబడినట్టి ప్రభావముగల పవిత్రినే మరల యనుష్ఠింపఁదగును. అట్టి పవిత్రియే యీతని యధికారమునకుఁదగినట్టి ప్రాయశ్చిత్తము కాఁగల దనుట.

౧౭. ఇవ్విధముగ ప్రాయశ్చిత్తములోఁ బ్రవేశింపఁ బెట్టుటయును దుష్టులను, కొట్టెదనని కర్రయెత్తిచూపించి భయపెట్టునట్టి వారివలెనే, వాఁడొనర్చునట్టి శిక్షలన్నియును వానియనుగ్రహఫలములే. దీని యభిప్రాయమేమనఁగా—

"యంహిరక్షితు మిచ్ఛంతి బుద్ధ్యా సంయోజయన్తితం" (ఎవనిని రక్షింపఁ దలంచుదురో వానికి జ్ఞానముఁ గలుగఁజేయుదురు) అను సామాన్యన్యాయమును బట్టియును, "రక్షతే భగవాన్ విష్ణుః భక్తానాత్మశరీరవత్" (శ్రీమన్నారాయణుండు తనభక్తులను తన శరీరమువలె కాపాడుచున్నాడు) అను విశేషవచనమును బట్టియును ఆశ్రితుల విషయమున భగవంతుండొనర్చునవి యన్నియును వాని యనుగ్రహఫలముగా నుండవలయును గాన, హితపరులగు తల్లిదండ్రాదుల వలెనే అనుతాపాదులఁ గలుగఁజేసి, శాస్త్రముద్వారా ప్రాయశ్చిత్తముఁ దెలియఁజేసి, యట్టి ప్రాయశ్చిత్తములోఁ బ్రవేశపెట్టుటయును, విధేయులు కానట్టి పుత్రాదులను చేతిలో బెత్తము నుంచుకొని కొడతాను సుమీ! అని భయపెట్టునట్లు, కొన్ని స్వల్పకష్టములఁ గలుగఁజేసి, యందులకు శాంతిఁ గలుగఁజేయుటయును ఇదియంతయును స్వభావసిద్ధముగ సమస్తజీవరాశులకును సుహృత్తగు సర్వలోకశరణ్యుని (భగవంతుని) యొక్క కృపాఫలంబనుకొని కృతజ్ఞులై యుండుట యావశ్యకము.

౧౮. ఇజ్జీరున్ద కాలం ధర్మానుబన్ధియాన భోగత్తిలుమ్ భోగబుద్ధియాలే ప్రావణ్యమ్పిఱన్దదాకిల్ ఇదుతన్నధికారాను రూపమాన కైంకర్యామృతరసత్తిఱ్కు తణ్ణీర్ తురుమ్బు ఎన్నదు.

‘రాగాద్యపేతం హృదయం వాగదుష్టా ఽనృతాదినా హింసాదిరహితః కాయః కేశవారాధనం త్రయమ్॥ అసక్తిరనభిష్వంగః పుత్రదారగృహాదిషు’ ఇత్యాదికళిల్పడియే ఆత్మగుణయుక్తనాయిరుప్పా నొరువనాకిలుమ్ గృహస్థానస్థైయిలే ధర్మావిరుద్ధభోగఙ్గళై శాస్త్రబలత్తాల్ వరవేణ్డి అత్తాల్ ముముక్షువాన వివనుక్కు ‘శరీరం వ్రణవత్పశ్యే దన్నన్తు వ్రణలేపనమ్। వ్రణసేచనవత్పానం వస్త్రంతు వ్రణపట్టవత్’ ఇత్యాదికళిల్పడియే వైరాగ్యజ్ఞానభక్త్యాదికళుక్కు అనుకూలమాన ఔషధాదిక్రమత్తాలే బుద్ధిపణ్ణ ప్రాప్తమాయిరుక్క అనాదిదుర్వాసనాపరిపాక విశేషత్తాలే ప్రయోజనాంతర పరనుడైయ విలక్కడి, ఇవనుడైయ బుద్ధియిలే వరుమదాకిల్ ఇత్తాల్ వరు

౧౮. ఈలోకమునందున్నప్పుడు శాస్త్రసమ్మతమగు భోగమునందైనను, అది భోగ్యంబనెడి తలంపుచే దానియందు ప్రీతిగలిగినట్లయిన, నట్టి ప్రీతి తనయధికారంబునకనుగుణం బైనట్టి కైంకర్యామృతరసమునకు పానకములో పుల్లవంటిది.

దీనియభిప్రాయ మేమనఁగా—

«రాగాద పేతం హృదయం వాగదుష్టా నృతాదినా హింసాదిరహితః కాయః కేశవారాధనత్రయం। అసక్తిర నభిష్వంగః పుత్రదారగృహాదిషు» (రాగాది రహితంబగు హృదయమును, అసత్యమాడుట మొదలగు వాటిచే దూషితంబు కానట్టి వాక్కును. హింసాదులనొనర్పని శరీరమును ఈమూఁడును కేశవారాధన మనిపించుకొనుచున్నవి. దారాపుత్ర గృహక్షేత్రాదుల విషయమున నాసక్తిలేకుండునది) ఇత్యాది తావులఁ జెప్పియున్నట్లు యాత్మగుణములు గలవాఁడైనను, గృహస్థావస్థయందు ధర్మావిరుద్ధంబులగుభోగంబులు శాస్త్రబలముచే సంప్రాప్తింపఁ గలవు. కావున వాటిని ముముక్షువగు నతండు «శరీరం వ్రణవత్పశ్యే దన్నంతు వ్రణలేపనం వ్రణపేచనవత్పానం వస్త్రంతు వ్రణపట్టవత్» (శరీరమును వ్రణమునుగాను, అన్నమును వ్రణమునకు పూయునట్టి యౌషధమును గాను, పానీయంబును వ్రణమును కడుగుట కుదకమునుగానును వస్త్రమును వ్రణమునకు కట్టునట్టి గుడ్డనుగానును దలంచునది) ఇత్యాదితావులఁ జెప్పియున్నట్లు, వైరాగ్యజ్ఞాన భక్త్యాదులకు అనుకూలంబులగు ఔషధాదులనుగాఁ దలంపవలసియుండ, యనాదిదుర్వాసనాపరిపాకవిశేషముచే వాటివిషయమై, ప్రయోజనాంతరపరునికిఁగల చెడుతలంపు యీతనికిఁ గలిగినట్లయిన, నంచుమూలముగ

వదారుప్రధానఫల ప్రతిబన్ధకమిల్లైయే యాకిలుమ్ ఇప్పోదజ్గిరు
న్ద అనుభవిక్కుఱ కైంకర్య రసత్తుక్కు సంకోచాది హేతు
వాకై యాలే ॥యన్ముహూర్తం క్షణంవాపి వాసుదేవో౽నచిం
త్యతే। సాహాని స్తన్మహచ్ఛిద్రం స భ్రాన్తిః స్సాచవిక్రియా॥
॥అవిలక్కైక్కు ప్పి వర్ కణ్మైక్కుమ్ శిర్ శిస్సుమ్, పావియేనైప్ప
ల నీకాట్టిప్పడుప్పాయో’ ఎన్నుమ్ భీతనాక ప్రాప్తమొన్ఱుపడి.
॥పృథివీం రత్నసమ్పూర్ణాం యః కృష్ణాయ ప్రయచ్ఛతి। తస్యా
ప్యన్యమనస్కస్య సులభో న జనార్దనః॥ పరాఙ్ముఖానాం గోవిం
దే విషయాక్రాన్తచేతసామ్ । తేషాం తత్పరమం బ్రహ్మ దూ
రాద్దూరతరే స్థితమ్’ ఇత్యాదికళిల్ వర్జనీయా భోగజ్గళన్ఱి క్కే-
మోక్షరుచియై విలక్కుమ్పడియాన ప్రయోజనాన్తరజ్గళిల్
ప్రావణ్యత్తైయుడై యార్కున ర్వేశ్వరన్ దుర్లభనెన్గిఱదు, ॥అథో

ప్రధానఫలంబునకు (మోక్షమునకు) ప్రతిబంధకం బెద్దియును లేకున్నను ప్రస్తుతము ఈలోకమందుండి యనుభవించునట్టి కైంకర్య రసమునకు సంకోచాదులఁ గలుగఁజేయునది యగుటం జేసి, ‹యన్ముహూర్తం క్షణంవాపి వాసుదేవో న చింత్యతే సాహాని స్తన్మహాచ్ఛిద్రం సాభ్రాంతిస్సాచ విక్రియా' (ఒక క్షణకాలమైనను భగవంతుని చింతింపకున్నట్లయిన, నదియే హానియు, గొప్పయాపత్తును, భ్రాంతియును, మనోవికారమున్ను) అనియు ‹అవితృప్త కోమకెనికర్ నైపరకుమెత్కుమ్ శిఱ్ఱిన్బమ్ పావియేనై వ్వలనీకాట్టి ప్పడుప్పాయో' (మనస్సు అల్లాడునట్లును పంచేంద్రియములు బాధింగునట్లును అనేకములగు స్వల్పసుఖములనుచూపించి పాపిష్ఠుండగు నన్ను బాధించెదవా?) అనియును పాయించినట్లు భయముతో ప్రవర్తింపవలసియున్నది యనుట. ‹పృథివీంరత్నసంపూర్ణాం యఃకృష్ణాయప్రయచ్ఛతి। తస్యాప్యన్యమనస్కస్యసులభో న జనార్దనః॥ పరాఙ్ముఖానాంగోవిందేవిషయాక్రాంతచేతసాం। తేషాంతత్పరమంబ్రహ్మ దూరాద్దూరతరేస్థితం' (రత్నపరిపూర్ణంబగు ఈపృథివినంతయును శ్రీకృష్ణునికి సమర్పించినట్టివాఁడైనను, విషయాంతరాసక్తంబైనట్టి మనస్సుగలవాఁడైనట్లయిన, నట్టివాఁడు భగవంతుని బొందుట యశక్యము. భగవంతునివిషయమున పరాఙ్ముఖుండై విషయాంతరాసక్తంబైనట్టి మనస్సుగలవానికి పరబ్రహ్మమున్ను ఎక్కువదుష్ప్రాప్యముగా నుండగలదు) ఇత్యాదులయందు త్యాజ్యంబులగు భోగంబుల విషయముననే కాకుండ, మోక్షరుచికి ప్రతిబంధకంబులగు ప్రయోజనాంతరములయెడల ప్రీతిగలవారికిన్ని సర్వేశ్వరుండుదుర్లభుండని తెలుపఁబడినది. ‹అథోపాయ ప్రవన్తోపి భ

పాయప్రసక్తోపి భుక్త్వా భోగా ననామయాన్। అస్తే విరక్తిమా
పాద్య విశత్తే వైష్ణవంపదమ్॥ ఎన్నదు మోక్ష రుచియుమ్
స్వర్గాదిరుచియుమ్ నడప్పార్ క్కు విళమ్బం వరుమెన్నిఅదు, ‹అ
ప్రాప్తితః పరిహార స్వపర్త్య స్వ్యరతామ్ ’ ఎన్గిఅ నిక్షేపరక్ష
యిల్ శ్లోకత్తైయుమిఙ్గే యనుసన్ధిప్పదు.

౧౯. ఇప్పడి నిషిద్ధభోగప్రావణ్యమ్ కైంకర్యామృతరస
త్తుక్కు విరుద్ధమాకైయాలే విషమ్బాలే। దూరపరిహారణీయమ్
ఎన్నదు.

సత్వనిష్ఠనాయ్ స్వామిక్కు నభిమతత్తిల్ విముఖనాక
ప్రాప్తనాయిరుక్క సర్వరుక్కుమ స్వప్నాద్యవస్థకళిలే నిషిద్ధ
ప్రవృత్తికళ్ వరుమాపోలవుమ్, అవహితరాన ఋషికళుక్కు
ఙ్కూడా ఓరళవుకళిలే దేవాదికళినాలే మోహితరా యకప్ప
డుమాపోలవుమ్, ముముక్షువుక్కు నిషిద్ధభోగప్రావణ్యం
వరుమాకిల్ ‹ అపాయా ద్విరతశ్చైవ న్మాంచైవ శరణంగతః।
తనూకృత్యాఖిలంపాపం మామాప్నోతి నరశ్శనైః’ ఇత్యాదిక

క్త్వాభోగా ననామయాన్ అంతేవిరక్తిమాసాద్య విశతే వైష్ణవంపదం' (స్వర్గాదిభోగ సాధనానుష్ఠానము నందాసక్తిగలవాడైనను, అట్టిస్వర్గాదిభోగంబుల ననుభవించినపిదప వైరాగ్యముగలవాఁడై భగవంతుని పొందుచున్నాఁడు) అని చెప్పినదాని యభిప్రాయమేమనఁగా—ఒకప్రక్కన మోక్షరుచియును, ఒకప్రక్కన స్వర్గాదిభోగానుభవ రుచియును ఈరెండును గలవారికి మోక్షము గలుగుటలో నాలస్యము గలుగఁగలదనుట. 'అప్రాప్తితః పరిహారన్ స్వపరైస్స్వరతాం' అను నిక్షేపరక్షయను గ్రంథమందలి శ్లోకములనున్న ఈసందర్భమున ననుసంధించుకొనునది.

౧౯, ఇట్లు నిషిద్ధభోగంబుల యెడలఁగల ప్రీతి కైంకర్యామృతరసమునకు విరుద్ధంబగుటంజేసి, వాటిని విషమునుగాఁ దలంచి దూరముగ విడనాడవలసినది.

దీని యభిప్రాయమేమనఁగా—

సర్వానిష్ఠుఁడై, స్వామికియిష్టంబులైన వాటివిషయమున విముఖుండై ప్రవర్తింపవలసియుండ, సామాన్యముగ అందఱికిని స్వప్నాద్యవస్థలయందు నిషిద్ధాచరణములు సంప్రాప్తంబులగునట్లును, జితేంద్రియులగు మహాత్ములకు సయితము ఒకానొకప్పుడు దేవాదులచే మోహితులుగాఁజేయఁబడి వారి వలలో చిక్కుపడుట తటస్థించునట్లును, ముముక్షువుకున్ను నిషిద్ధభోగంబులవిషయమున ప్రావణ్యము గల్గినట్లయిన. 'అపాయాద్విరతిశ్చాశ్వ న్న్యాంగచైవ శరణంగతః తనూకృత్యాఖిలం పాపం మామాప్నోతి నరశ్శనైః' (మోక్షప్రతిబంధకంబులగు నిషిద్ధభోగముల యెడల వైరాగ్యముగలవాఁడై నన్ను శరణు

ళిప్పడియే ఇవ్వు ప్రాయశ్చిత్తం దణ్డవిశేషఙ్గళ్ వరుమద
మేలే అసత్కల్పనాన తనక్కు ఉజ్జీవనముమాయ్ భోగము
కైయాలే' అమృతకల్పమాన కైంకర్యానుభవత్తుక్కు '
కారాదికళై పణ్ణుకైయాలే 'విషస్య విషయాణాంచ ద
మత్యంతమంతరమ్ । ఉపభుక్తం విషం హన్తి విషయాస్
ణాదపి' ఇత్యాదికళై యనుసన్ధిత్తు సన్నిధియిరిత్యాగం పణ్
ణ్ణాద పాపత్తి లకప్పడాదపడి నిపుణనిరూపణమ్పణ్ణి సర్వా
ళిల్లాద దేశంగళిలే వర్తిక్కుమాప్పోలే నిషిద్ధభోగ సంభా
యిల్లాద దేశఙ్గళిలే వర్తిక్కవుమ్, 'పాపం ప్రజ్ఞాం నాశ
క్రియమాణం పునఃపునః । నష్టప్రజ్ఞః పాపమేవ పునరార
నరః' ఇత్యాదికళిల్ శొన్న పాపారంభక పాపత్తు
ప్రాయశ్చిత్తమాక యేఱ్కవే ప్రపత్తి పణ్ణి
ప్రాప్తమెన్నవడి, ఇప్పడి వర్తిక్కుమవర్ 'అహోరివ బు
ద్ధ్యత స్నానాన్నరణాదివ । కుణపాదివచ స్త్రీభ్యస్స
వా బ్రాహ్మణావిదుః' ఇత్యాదికళిప్పడియే దేవర్కళుక్కు

జొచ్చినట్లయిన పాపంబుల నన్నింటిని క్షీణింపజేసికొని క్రమేణ నన్ను పొందగలడు) ఇత్యాదితావులఁ జెప్పియున్నట్లు, ఈ విషయమున ప్రాయశ్చిత్తముగ ఆయాదండనలు సంభవించుట కుపైగా నసత్కల్పుండగు తనకు ఉజ్జీవనమున్ను భోగమున్ను అగుటంజేసి అమృతానుభవ ప్రాయంబగు కైంకర్యానుభవమును అనధికారాదులను గలుగఁజేయుటచే 'విషస్య విషయాణాంచ దూరమత్యంత మంతరం ఉపభుక్తం విషంహన్తి విషయా స్స్మరణాదపి' (విషమునకును శబ్దాదివిషయంబులకును ఎక్కువభేదముగలదు, విషము తనను తినుటచే జంపుచున్నది. శబ్దాదివిషయంబులన్ననో తమను స్మరించుకొనిన నంతమాత్రముచేతనే యట్టివానిని నశింపఁజేయుచున్నవి) ఇత్యాది వాక్యముల ననుసంధించుకొని [illegible] విడనాడుటకు వీలు లేకుండ చేయునట్టి పాపంబులలోఁ జిక్కుపడకుండ, నైపుణ్యముతోఁ బరిశీలించి సర్పాదులు లేనట్టి ప్రదేశమునందు సంచరించునట్లు నిషిద్ధభోగంబు లెంతమాత్రము మనస్సునకు రానట్టి ప్రదేశంబులయందు వసించుటయును, 'పాపం ప్రజ్ఞాం నాశయతి క్రియమాణం పునఃపునః నష్టప్రజ్ఞః పాపమేవ పునరారభతే నరః' (పాపము ప్రజ్ఞను నశింపఁజేయుచున్నది పాపంబుల మూలముగ ప్రజ్ఞ నశించినట్టివాఁడు మరల పాపంబులనే యొనర్చుచుండును) ఇత్యాదితావులఁ జెప్పియున్నట్లువేఱొక్క పాపంబునకు హేతుభూతంబులగు పాపంబులకై ప్రాయశ్చిత్తముగాను ముందుగనే ప్రవత్తి నొనర్చియుండుట ఆవశ్యకంబనుట. ఇవ్విధముగ ప్రవర్తించునట్టివాఁడు 'అహేరివబుణాద్భీతః సన్మానాన్మరణాదివా కుణపాదివచస్త్రీభ్య స్తందేవా బ్రాహ్మణం

బహుమానవిషయమాన్, ‹పరరంధ్రేషు జాత్యంధాః పరదా
రేష్వపుంసకాః। పరీవాదేషు యేమూకా స్తేతీవ దయితా
మమ। తస్మయత్వేన గోవిందే తేనరా స్త్యక్తజీవితాః। విష
యత్యాగిన స్తేషాం విజ్ఞేయంచ తద స్త్రికే॥ క్షణేపితే యద్వి
రహాః౨ తిదున్నహా’ ఎన్రపడి సర్వేశ్వరనుక్కు నిరతిశయ
ప్రీతి హేతువామ్.

౨౦. కైంకర్యమావతు స్వామియుకన్దయేవన్ త్తొ
ప్పిల్ శెయ్కైయాలే ఇదు యథాశాస్త్రం జ్ఞానా లుకిప్పామ్.
ఎన్రదు.

నిత్యముక్తరుమ్ భగవత్ప్రీతి హేతుక్కళెన్ఱోణ్డు నిర
పేక్షసర్వ :విషయజ్ఞానత్తాలే సాక్షాత్కరిత్తు కైంకర్యమ్పణ్ణి
మాప్పోలే యన్నికే బద్ధదశైయిల్ కరణసాపేక్షరై యుణ్డా

విదుః' (పామునుండివలెనే ఋణమునుండి భయపడువాఁడును, మరణమునుండి వలెనే సన్మానము నుండి భయపడువాఁడును, పీనుగనుండవలెనే స్త్రీలనుండి భయపడువాఁడును నగు వానిని దేవతలు బ్రహ్మవేత్తనుగా భావించుదురు) ఇత్యాది ప్రమాణం జెప్పియున్నట్లు దేవతులచేతనున్న గౌరవనీయుండు కాఁగలఁడు. మరియు నట్టివాఁడు ‘పరరంధ్రేషుజాత్యంధాః । పరదారేష్వపుంసకాః। పరీవాదేషుయేమూకాః తేతీవదయితామమ॥ తన్మయత్వేనగోవిందే యేనరాస్త్యక్తజీవితాః । విషయత్యాగినస్తేషాం పిజ్ఞేయుంచతదంతికే । క్షణేపితేయద్విరహోతిదుస్సహః (ఎన్నఁడు నెవ్వరు పరులదోషములను గన్పెట్టరో, ఎన్నటికిని పరదారా సాంగత్యముఁ జేయరో ఎన్నడును యితరులను దూషింపరో అట్టివారు నాకెక్కువ ప్రియులు. భగవంతునిపై నిరంతరము మనస్సునుంచి జీవితమును విడనాడినట్టివారు విషయత్యాగులు. అట్టివారి సన్నిధియందే తెలిసికొనునది. అట్టివారినిక్షణకాలమైనను విడనాడియుండుట దుర్లభము) అన్నట్లు సర్వేశ్వరుని కెక్కువ ప్రియుండు కాఁగలఁడు.

౨౦. కైంకర్యంబనఁగా స్వామి చెప్పినదానిఁ జేయుటయే కాన, దానిని (శ్రుతిస్మృతిర్మమైవాజ్ఞాఅన్నట్లు) శాస్త్రప్రకార మొనర్చినచో, నది భగవత్ప్రీతికి హేతువగును.

దీని యభిప్రాయ మేమనఁగా—

నిత్యులును ముక్తులును భగవత్ప్రీతికి హేతువులైనట్టివాటిఁగాని, వేఱొక్క దాని సహాయముపై యాధారపడనట్టి సర్వవిషయ జ్ఞానముచే సాక్షాత్కరించి కైంకర్యమొనర్చునట్లు కాకుండ, బద్ధావస్థయందు ఇంద్రియ సహా

కైయాలుమ్ ప్రత్యక్షాదికళుక్కు నిలమిల్లాద విషయత్తిల్ ।
పితృదేవమనుష్యాణాం వేద శ్చక్షుస్సనాతనః। మాసం ప్రదీప
మివ కారుణికో దదాతి' ఇత్యాదికళిల్పడియే శాస్త్రమొఴియ
కణ్ణుమ్ కైవిళక్కు మిల్లామైయాలుమ్ 'యశ్శాస్త్రవిధిము
త్సృజ్య వర్తతే కామకారతః । నససిద్ధి మవాప్నోతి నసుఖం
నపరాంగతిమ్॥' అశాస్త్ర మాసురం కృత్స్నమ్' మెన్ఱు అరుళిచ్చె
య్దదు ఇజ్ఞత్తై స్వయంప్రయోజన కైంకర్యత్తిలుమ్ 'సామాన్య
న్యాయమాకైయాలు 'మఱివిలేనుక్కరుళాయ్, అటియాద
పిళ్ళైకళోడు' ఎన్ఱునిఱ్కు ప్రాప్తమాన వవస్థైయిలే స్వాభిమ
త మాత్రత్తావే ఒన్ఱై కైంకర్యమెన్ఱు శెయ్దాల్ ఇదుస్వామి
క్కభిమత మెన్గిల నియమమిల్లామైయాలుమ్ 'లోకే ప్రియత
మా న్యాత్మన శ్చేష్టాని శాస్త్రవిరుద్ధాని' ఎన్గిల నిత్యత్తిలే శ్రీ
భాష్యకార రరుళిచ్చెయ్ కైయాలుమ్ 'స్వయన్తు రుచిరేదేశే
క్రియతామితి మాంవద' ఎన్గిల కట్టళైయిలే 'కింకరోమి' ఎన్ఱు

యమవసర మగుటం జేసియును, ప్రత్యక్షాదులకు గోచరము
గానిదాని(భగవంతుని) విషయమున, ‹పితృదేవమనుష్యాణాం
వేదశ్చక్షుస్సనాతనః। మానం ప్రదీపమివ కారుణికో దదాతి' (స
నాతనుండగు భగవంతుండు పితృదేవ మనుష్యులకు వేదశా
స్త్రంబను నేత్రమును దీపమునువలె నొసంగియున్నాఁడు) ఇత్యాది
తావులఁ జెప్పియున్నట్లు, శాస్త్రము తప్పితే నేత్రములున్న దీప
మున్ను లేకపోవుటం జేసియును, ‹యశ్శాస్త్రవిధిముత్సృజ్య వర్త
తే కామకారతః। న స సిద్ధిమవాప్నోతి న సుఖం న పరాం గతిం। అశా
స్త్రమాసురం కృత్స్నం' (ఎవ్వండు శాస్త్రమును త్యజించి స్వేచ్ఛ
గ సంచరించునో అట్టివానికి, సిద్ధిగాని, సుఖముగాని, మోక్షము
గాని లేదు. శాస్త్రసిద్ధము కానిదంతయును రాక్షసకృత్యము)
అని చెప్పినది ఈలోకమున స్వయంప్రయోజనముగా నొనర్పం
బడునట్టి కైంకర్యము విషయమునను సామాన్యముగ
వర్తించుటం జేసియును, ‹అఱివిలేన క్కుఱుళాయ్ - అఱియాద
పిళ్ళైకళ్ళోడు' (బుద్ధితెలియని పిల్లలవలె జ్ఞానహీనుండగు నన్ను
కృపతో చూడుము) అన్నట్టి స్థితిలో నుండవలసి యున్నప్పుడు,
తనకిష్టమైనదియైనంతమున నద్దియైన నొక్కదానిని కైంకర్యంబని
యొనర్చినట్లయిన, అది స్వామికెన్ని యిష్టంబై యుండున నేడినియ
మంబెద్దియును లేనందునను, ‹లోకే ప్రియతమాన్యాత్మన శ్చేష్టా
ని శాస్త్రవిరుద్ధాని' (లోకమునందు తనకిష్టంబైనట్టి కార్యములు
శాస్త్రవిరుద్ధంబులు కానివై యుండవలయును) అని శ్రీభాష్య
కారులవారు ఆహ్నికగ్రంథమునందు సాయించియున్నందు
నను, ‹స్వయంతురుచిరే దేశే క్రియతామితి మాం వద' (స్వామీ!
దేవరవారే స్వయముగ తమకిష్టమైనట్టి తావున పర్ణశాలను

దాపర్ నిఱ్కుం స్వామిశోల్ల చ్చెయ్య మదువుమ్ కైంకర్యమా
క వేణ్డుకైయాలుమ్ శెయ్‌దవేల్ వియనావ ప్రపన్ననుక్కుమ్
యావచ్ఛరీరపాతం యథాధికారం యథాశాస్త్రం నడన్దా
లిదువుమ్ 'ప్రహార్షయిష్యామి' ఎన్గిఱ ప్రధానఫలపర్యంతమా
మెన్ఱపడి.

౨౧. భగవత్కైంకర్యముమ్ భాగవతకైంకర్యము
మ్ శేరవనుష్ఠిక్క వరిదానపోదు పరమపురుషార్థ కాష్ఠైయాన
భాగవతకైంకర్యమే ఉపాదేయతముమ్ ఎన్ఱదు,

ప్రణవత్తిల్ శిక్షితస్వరూపనాకైయాలే భాగవతకైంక
ర్యం ఇవనుక్కు ప్రాప్తమాయిరుందదు, ఇప్పడియానా లిరణ్డు
మ్ శేరవనుష్ఠిక్కవరుమ్పోదు శేరవనుష్ఠిక్కవుమ్, ఇరణ్డత్తొ
ట్టై విడవేణ్డుమ్పడియాన వాపద్దశైయిలే,

శ్లో॥ తస్మాద్విష్ణుప్రసాదాయ వైష్ణవాన్పరితోషయేత్।
ప్రసాదసుముఖో విష్ణుస్తేనైవ స్యాన్న సంశయః॥

శ్లో॥ మమ మద్భక్తభక్తేషు ప్రీతిరభ్యధికా భవేత్।
తస్మాన్మద్భక్తభక్తాశ్చ పూజనీయా విశేషతః॥

నిర్వహించుటకై యాజ్ఞాపింపుడు) అని శ్రీలక్ష్మణస్వామివారు ప్రార్థించినప్రకారము ఏమిచేయుదును? అని దాసుండు నీవు వంటి, స్వామి నియమించినదాని జేయుటయున్న కైంకర్యము కావలసియున్నందునను, ఆత్మసమర్పణయాగము నొనర్చియున్నట్టి ప్రపన్నునికిన్ని, యావజ్జీవము తన యధికారము కనుగుణముగ శాస్త్రప్రకారము ప్రవర్తించి ట్లయిన, నిదియును 'ప్రహ్లాదయిస్వామి' అన్నట్లు భగవంతుని సంతోషపెట్టుట యనునదే ప్రధానఫలములలో నత్యద్భుతము [illegible]గల దనుట.

౨౧. భగవత్కైంకర్యమును భాగవతకైంకర్యమును రెంటింటి నొనర్చుట యశక్యంబైనప్పుడు, పరమపురుషార్థకాష్ఠయగు భాగవతకైంకర్యమునే యనుష్ఠించునది.

దీని యభిప్రాయ మేమనగా—

ప్రణవమునుండి స్వరూపజ్ఞానము గలిగినవాం డగుటం జేసి భాగవతకైంకర్యం బీతనిస్వరూపాను[illegible]మై యున్నది. ఇందుచే భగవద్భాగవతకైంకర్యంబులను రెంటినిన్ని కూడ యనుష్ఠింపవలసి వచ్చినప్పుడు రెంటినిన్ని చేర్చి యనుష్ఠింపవచ్చును. ఈరెంటిలో నొక్కదానిని విడనాడవలసినంతటి కష్టస్థితి తటస్థించినప్పుడు,

తా॥ విష్ణువుని సంతోషపెట్టుటకై విష్ణుభక్తులను సంతోషపెట్టునది. అందుచే భగవంతుండు నిస్సంశయముగ సంతోషపడును.

తా॥ నాభక్తుల భక్తులయెడల నాకెక్కువ ప్రీతి. కావున నట్టివారు విశేషముగ ఆదరింపవలసినవారు,

శ్లో॥ ఆరాధనానాంసర్వేషాం విష్ణోరారాధనంపరమ్।
తస్మాత్పరతరంప్రోక్తం తదీయారాధనంపరమ్॥

శ్లో॥ అనాదృతసుతంగేహీ పురుషం నాభినందతి।
తథాఽనర్చితసద్భక్తం భగవా న్నాభినందతి॥

శ్లో॥ స్వారాధనంవిహాయాపి స్వభక్తానర్చయ న్తియే।
తేభ్యః ప్రసన్నో భగవాం స్సిద్ధి మిష్టాంప్రయచ్ఛతి॥

ఇత్యాది ప్రమాణ విశేషఙ్గళాలుమ్ 'ఏన్ఱ్ యిరుప్పారై ఎల్లుమే శ్రీవచనైయ్యాన్ఱ్ యిరుప్పార్ తవమ్' ఎన్గిఱ న్యాయం స్వయం ప్రయోజనకైంకర్యత్తిలుమ్ సమానమాకై యాలున్, భాగవతకైంకర్యం తన్నిలే భగవత్కైంకర్యత్తై క్కండు కృతార్థనాయిరుక్కై ప్రాప్తమెన్ఱపడి.

౨౨. ఇవై యిరండిలుమ్ ప్రధాన మాచార్య కైంకర్యమ్ ఎన్నదు.

భగవాన్ పక్కలిల్ పోలే ఆచార్యన్ పక్కలిలుమ్ అనువర్తిప్పనెన్ఱు అతిదేశిత్తు పనస్తిక్కై,

శ్లో॥ గురోర్గురుతరంనాస్తి గురోరన్యం నభావయేత్।
గురోర్వార్తాం కథాంచైవ గురోర్నామసదాజపేత్॥

తా॥ అందఱిని ఆరాధించుట కంటెను విష్ణువు నారాధించుట మేలు. వాని నారాధించుట కంటెనున్ను వాని భక్తుల నారాధించుట మేలు.

తా॥ తనపుత్రుని తిరస్కరించినట్టి వానిని తండ్రి యాదరించునా? అట్లే తన భక్తుల నాదరింపనివారిని భగవంతుండు ప్రేమింపడు.

తా॥ భగవదారాధనమును విడనాడినదైనను, భగవద్భక్తుల నారాధించునది. అందుమూలముగ సంతోషించినట్టివాఁడై భగవంతుండు ఇష్టసిద్ధిని గలుగఁజేయఁగలడు.

ఇత్యాది [illegible] వాక్యములఁబట్టియును 'ఎన్ పోయి రుప్పారై వె[illegible] వరై చ్చాత్తియిరుప్పార్ తవమ్' భాగవతులకు కైంకర్యము నెఱపుట భగవత్స్తోత్రమును మించినది) అను న్యాయము స్వప్రయోజనంబగు కైంకర్యము విషయమునను వర్తించుటం జేసియును భాగవతకైంకర్యం బొనర్చుటచేతనే భగవత్కైంకర్యమునున్ను సిద్ధించునట్టి దానినిగాఁ జూచి కృతార్థుండగుట యావశ్యకం బనుట.

౨౨. ఈ రెంటిలో ప్రధాన మాచార్య కైంకర్యము.

దీని యభిప్రాయ మేమనఁగా—

భగవంతుని విషయమునవలెనే దానితోఁబాటు ఆచార్యుని విషయమునను వర్తించునదియని యింతమాత్రమే చెప్పఁబడ,

తా॥ ఆచార్యునికంటెను గొప్పవాడులేడు. ఆచార్యుని సమాచారంబులను జెప్పుచు, తన్నామస్మరణమును సదా యొనర్చునది.

శ్లో॥ గురురేవ పరంబ్రహ్మ గురురేవ పరాగతిః
గురురేవ పరా విద్యా గురురేవ పరంధనమ్॥ ।
శ్లో॥ గురురేవ పరః కామో గురురేవ పరాయణః'

ఇత్యాదికళిలే ఆచార్యకైంకర్య ప్రాధాన్యం ప్రమితమాకైయాలుమ్, భగవద్భాగవత కైంకర్యజ్గళుమ్ ఆచార్య సక్షైయాల్ పడక్కడవేణ్డుకైయాలే ఆచార్యకైంకర్యత్తై నిరూపిత్తుప్పార్త్తాల్ ఇదు భగవదాజ్ఞా సిద్ధమాకైయాలే భగవత్కైంకర్యము మాచార్యనుడైయ భాగవతత్వ సామాన్యత్తాలే ఇదుతానే భాగవతకైంకర్యమాయ్ నిఱ్కైయాలే,

శ్లో॥ చక్షుర్గమ్యం గురుం త్యక్త్వా
శాస్త్రగమ్యన్తు యస్స్మరేత్।
హస్తస్థముదకం త్యక్త్వా
ఘనస్థ మభివాంఛతి॥

శ్లో॥ సులభంతు గురుం త్యక్త్వా దుర్లభం య ఉపాసతే।
లబ్ధం త్యక్త్వా ధనం మూఢో గుప్తమన్వేషతే క్షితౌ'

ఇత్యాదికళిల్ చొల్లుగిఱపడియే ఆచార్యకైంకర్యత్తై విట్టు భగవత్కైంకర్యాదికళిలే ఇழియక్కడవనల్లన్. కణ్ణినుణ్ శిఱుత్తామ్బుప్పడియే ఆచార్యకైంకర్య ప్రధానరాయ్ నిన్ఱు తిరితన్దాకిలు

తా॥ ఆచార్యుండే పరబ్రహ్మము. ఆచార్యుండే యాధారము. ఆచార్యుండే బ్రహ్మవిద్య ఆచార్యుండే గొప్పధనము

తా॥ ఆచార్యుండే పురుషార్థము ఆచార్యుండే పరమాశ్రయము.

ఇత్యాదితావులయందు ఆచార్యకైంకర్యము ప్రధానంబైనదిగాఁ దెలుపఁబడినందునను, భగవద్భాగవత కైంకర్యంబులు సయితము ఆచార్యానుజ్ఞచే జరిపింపవలసినవి యైనందునను, ఆచార్య కైంకర్యమును పరిశీలించి విచారించితిమేని యిది భగవదాజ్ఞా సిద్ధంబగుటం జేసి యిదియును భగవత్కైంకర్యంబగును. మరియు ఆచార్యుండును భాగవతులలో నొక్కండు గాన నట్టి యాచార్య కైంకర్యము భాగవతకైంకర్యమున్ను కాఁగలదు. ఈహేతువులను బట్టి.

తా॥ చక్షురింద్రియ గోచరుండగు గురువును వదలి శాస్త్రవేద్యుండగు గురువును (భగవంతుని) ఎవ్వఁడు స్మరించుకొనునో, అట్టివాఁడు చేతిలోనుండు యుదకమును వదలుకొని మేఘములలో నుండునట్టి యుదకముకై యాశపడునట్టి వానివంటివాఁడు.

తా॥ సులభుండగు గురువును వదిలి దుర్లభుండగు గురువును (భగవంతుని) యెవ్వఁడు ఉపాసించునో, వాఁడు చేజిక్కిన ధనమును పోఁగొట్టుకొని భూమిలో నెచ్చటనో గూఢముగా పాతిపెట్టియున్నట్టి ధనమునకై వెదకునట్టి వానివంటివాఁడు.

ఇత్యాదితావులఁ జెప్పియున్నట్లు ఆచార్య కైంకర్యమును విడనాడి భగవత్కైంకర్యాదుల నవలంబింపఁగదు. శ్రీశ జ్ఞానుణ్ శిరుత్తాంబను గ్రంథమునఁ జెప్పియున్నట్లు, ఆచార్య

న్నైయప్పిరానుడై, కణ్ణియణోల తిరువరుక్కాణ్పినార్, పెరియ వణ్ కురుకూర్ నకర్ నమ్బిక్కాళ్ ఉరియనా యడియేన్ పెఱ్ఱ నమ్బియే' ఇత్యాదికళిల్పడియే ఆచార్యాభిమతమెన్ఱు యథాకాలం భగవద్భాగవతకైంకర్యఙ్గళై యనుభవిక్క ప్రాప్తమెన్ఱపడి.

౨౩ ఇక్కైంకర్యపరనుక్కు పరమైకాన్తికళుకన్దవిడమే ఉచితస్థా[illegible] న్ఱదు.

కర్మశీలరాయిరుప్పార్క్కు వాసస్థానమాక శాస్త్రార్థఙ్గళ్ వకుత్త పుణ్యదేశఙ్గళ్ కలికాలాది దోషఙ్గళాలే మ్లేచ్ఛాది పరిగృహీతఙ్గళాయ్ 'నాధర్మజనభూయిష్ఠ' మిత్యాదికళిల్పడియే పరిత్యాజ్యఙ్గళాకైయాలుమ్, పుణ్యదేశఙ్గళుక్కు చ్చొల్లుమ్ శిల లక్షణఙ్గళుక్కు అవ్యాప్త్యతివ్యాప్తికళుణ్డాకైయాలే, ఇవై ప్రాయికఙ్గళాకైయాలుమ్ ''ఆత్మనస్తుష్టి రేవచ'' ఇత్యాదికళై ప్పార్త్తు తన్నభిమతమాత్రత్తాలే ఒరుదేశత్తై యఱుదియిట్టుక్కొళ్ళప్పార్త్తాల్ అదుతప్పుమ్ కూడుకైయాలుమ్ ''ఏకః కార్యం ననిర్ణయేత్'' ఎన్ఱదు శాస్త్రనిషిద్ధమా

కైంకర్య ప్రధానులై యుండి, «తిరుత్తణ్కాలుమ్ దేవపిరాను దై కక్కుటియకోల తిరుపతుకాణ్పార్ పెరియువణ్కురుహూర్ నగర్ నమ్బికాళ్ ఉరియనాయడియేన్ పెత్తనన్నైయే' (తిరునగరికి నిర్వాహకులగు శ్రీనమ్మాళ్వారులే ప్రాప్యప్రాపకంబులని నమ్మియుండునట్టి నేను అట్టి శ్రీనమ్మాళ్వారులు ప్రీతించినది యగుటను బట్టి భగవద్దివ్య మంగళవిగ్రహమును సేవించెదను) ఇత్యాదిగాథాదులఁ జెప్పియున్నట్లు ఆచార్యాభిమతంబులనెడి తలంపుతో కాలపరిస్థితులనుబట్టి భగవద్భాగవత కైంకర్యంబులననుభవించుట యావశ్యకంబనుటఁ.

93. ఇట్లు కైంకర్యపరుండైనట్టివానికి పరమైకాంతులు వేంచేసియున్నట్టి స్థానమే యుచితమైనట్టి వాసస్థానము.

దీని యభిప్రాయమేమనఁగా—

కర్మిష్ఠులుగానుండునట్టి వారికి వాసస్థానముగాను శాస్త్రీయము లొప్పుకొనినట్టి ప్రదేశంబులు కలికాల దోషం-బులవలన మ్లేచ్ఛాదులచే నాక్రమింపఁబడినవై, «నాధర్మిజ భూయిష్ఠం' (కర్మనిష్ఠులుకాని వారుండునట్టి ప్రదేశమున వసింపకూడదు) అన్నట్లు పరిత్యాజ్యంబు లగుటంజేసియును, పుణ్యదేశంబుల విషయమగు కొన్నిలక్షణంబులకు అతివ్యాప్త్యవ్యాప్తిదోషంబు లుండుటంజేసి యవి సామాన్యంబులైనందునను. «ఆత్మనస్తుష్టిరేవచ' (తనకు సంతోషముగా నున్నట్టి తావుల వసించునది) ఇత్యాది ప్రమాణములఁబట్టి తనకిష్టంబైనది యగుటనుబట్టి మాత్రమే యేదొక ప్రదేశమును వాసస్థానముగా నేర్పఱచుకొనినట్లైయున, అది తప్పియునుపోఁదగియుండుటంజేసియును «ఏకః కార్యంననిర్ణయేత్' (ఒక్కండుగా దేనినిన్ని నిర్ణ

కై యాలుమ్ రాజసతామసపురుషబుద్ధియోడే కూడిన్గొళ్ళ ప్పార్గళ్ "యయాధర్మ మధర్మంచ కార్యంచా కార్యమేవచ। అయథావ త్ప్రజానాతి బుద్ధి స్సాపార్థ రాజసీ" ఇత్యాదికళిల్పడియే అవర్కళుడైయ కలక్కత్తై యిట్టు తన్నుళ్ళ తెళివైయుమ్ కలక్కప్పడియాయ్ నైక్కైయాలుమ్ సమ్యక్ జ్ఞానహేతువాన సత్త్వగుణోన్మేషత్తాలే అనన్యార్హ శేషత్వ జ్ఞానవాన్గళుమ్ అనన్యోపాయరుమాయ్ అనన్య ప్రయోజరుమాన ప్రతిబుద్ధాధికారికళ్ తఙ్గళుక్కు స్వరూపప్రాప్త స్వామికైంకర్యత్తుక్కు నిలమిదు వెన్ఱు విసంవాదయాయ్ నిర్ణయిత్తు ఆదరిత్తుడనే వర్త్తిక్కుమ్ క్షేత్ర మార్యావర్తాదికళన్ఱిక్కే యొక్తిన్దాలుమ్, అవర్గళుక్కు అవ్విడయాకిఙ్గళ్ కణ్డతిల్లైయే యాకిలుమ్,

శ్లో॥ "నిగృహీతేంద్రియగ్రామో యత్రయత్ర వసేన్నరః।
తత్రతత్ర కురుక్షేత్రం నైమిశం పుష్కరంతథా॥

శ్లో॥ తులసీకాననం యత్ర యత్రపద్మవనానిచ॥
వసన్తి వైష్ణవాయత్ర తత్ర సన్నిహితో హరిః॥

శ్లో॥ యత్ర భాగవతాస్స్నానం కుర్వంతి విమలాశయాః।
తత్తీర్థ మధికం విద్ధి సర్వపాపప్రణాశనమ్॥

యుంపఁ గూడదు' అని చెప్పి యాస్కందున నది శాస్త్ర నిషిద్ధం బగుటం జేసియును, రాజసతామస బుద్ధి గల వారితోఁ జేరి యాలోచించితే (యయాధర్మ మధర్మంచ కార్యంచా కార్యమేవచ అయథావత్ప్రజానాతి బుద్ధిస్సా పార్థరాజసీ' (దేనిమూలముగ ధర్మాధర్మంబులను యథార్థరీతిని తెలిసికొనఁజాలడో, అట్టిబుద్ధి రాజస మనఁ బడుచున్నది) ఇత్యాది తావులఁ జెప్పియున్నట్లు, అట్టివారి యజ్ఞానము మూలముగ తనకున్నట్టి జ్ఞానమున్ను పోవుటకు సిద్ధంబగుటం జేసియును, యథార్థజ్ఞానమునకు హేతుభూతంబగునట్టి సత్వగుణము అతిశయించుటచే అనన్యార్హ శేషత్వ జ్ఞానము గలవారును, అనన్యోపాయులును, అనన్య ప్రయోజనులును నగు ప్రతిబుద్ధాధికారులు తమకు స్వరూపంబగు భగవత్కైంకర్యం బొనర్చుటకు అనుకూలంబగు ప్రదేశంబిద్దియని విచారించి నిర్ణయించి ప్రీతితో వసించునట్టి క్షేత్రము ఆత్మావస్థాదులకు కాకపోయినను, అట్టిప్రదేశంబున నట్టి లక్షణములు కానఁబడక పోయినను,

తా॥ ఇంద్రియ జయము గలవాఁ డెచ్చట వసించునో, అదియే కురుక్షేత్రము. నైమిశమును, పుష్కరమును నదియే.

తా॥ ఏప్రదేశమున తులసీవనంబు లుండునో, ఏ ప్రదేశమున, పద్మములుండునో, ఏప్రదేశమున శ్రీవైష్ణవులు వసించుదురో, ఆప్రదేశమున భగవంతుండు సిద్ధముగా నుండును.

తా॥ ఏ తీర్థమునందు నిర్మలమనస్కులగు భగవద్భక్తులు స్నానము చేయుదురో, అట్టి తీర్థము సర్వపాపములను నశింపఁజేయునట్టి దానినిగా నెఱుంగునది.

శ్లో॥ నిమిషం నిమిషార్ధంవా యత్ర తిష్ఠన్తి వైష్ణవాః ।
